


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 261 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 28 జనవరి 2026 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




సింగరేణి కుంభకోణాన్ని

# అడ్డుకోవాలి

- గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- “సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం
- ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది
- కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

హైదరాబాద్


సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఆర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. “సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది.

- మిగతా3లో

రాష్ట్రంలో రసవత్తరంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోరు

# మోగిన నగారా

## మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



- ఫిబ్రవరి 11న పోలింగ్, 13న కౌంటింగ్
- 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- తక్షణమే రాష్ట్రంలో అమల్లోకి ఎన్నికల కోడ్
- నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ
- ఫిబ్రవరి 16న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

తెలంగాణ రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల కోసం రేపటి నుంచి ఈ నెల 30 వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. వచ్చే నెల 16వ తేదీన కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరుగుతాయని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో 52 లక్షల 43 వేల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 130 మున్సిపాలిటీలు ఉంటే వివిధ కారణాలతో 116 మున్సిపాలిటీలలో మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. కంట్రోల్ రూం నుంచి ఓటింగ్ ప్రక్రియను మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. రూ.50 వేలకు మించి నగదుకు లెక్క చూపవలసి ఉంటుందని స్పష్టం చేశారు.



## యాసిడ్ దాడి నిందితుల ఆస్తులు ఎందుకు వేలం వేయకూడదు

- రాష్ట్రాలకు సుప్రీం ప్రశ్న
- బాధితులకు పునరావాసం, పరిహారం, చికిత్స వంటి వాటికోసం ఈ ఆస్తిని వాడుకోవచ్చు
- యాసిడ్ దాడి బాధితులకు కనీస పరిహారంగా అందిస్తున్న రూ.3 లక్షలు సరిపోవని వ్యాఖ్య
- ఈ పరిహారం పెంచేందుకు అవసరమైతే నిందితుల ఆస్తుల్ని జప్తు చేసి, వేలం ఎందుకు వేయకూడదో చెప్పాలని సూచన



## ఆ ఉద్యోగుల గ్రాట్యుటీ గందరగోళానికి తెర

- రూ. 20 లక్షల పరిమితిపై కేంద్రం కొత్త మార్గదర్శకాలు
- సీపీఎస్‌ఈ ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపుపై ఏకీకృత మార్గదర్శకాలు విడుదల
- రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితిపై నెలకొన్న గందరగోళానికి తెర
- 2018 మార్చి 29 నుంచి ఈ పరిమితి అన్ని సంస్థలకు తప్పనిసరి
- అంతకుముందు కాలానికి సంస్థల ఆర్థిక స్థోమతే ప్రామాణికం
- 7వ వేతన సంఘం సిఫార్సులు సీపీఎస్‌ఈ ఉద్యోగులకు వర్తించవని స్పష్టీకరణ



## డిజిటల్ రూపంలో బడ్జెట్ పత్రాలు

- ముగిసిన హల్వా వేడుక...
- బడ్జెట్ ప్రవేశపెట్టేవరకు వాళ్లు బయటికి రారు!
- కేంద్ర బడ్జెట్ 2026-27 తయారీలో ముగిసిన హల్వా వేడుక
- ఈ వేడుకతో ప్రారంభమైన బడ్జెట్ అధికారుల ‘లాక్-ఇన్’ పీరియడ్
- ఫిబ్రవరి 1న పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్
- మొబైల్ యాప్‌లోనూ అందుబాటులో ఉండనున్న బడ్జెట్ పత్రాలు
- ప్రసంగం పూర్తయ్యాకే యాప్‌లో బడ్జెట్ వివరాలు వెల్లడి

మేడారం మహా జాతరకు

# సర్వం సిద్ధం

- నేటి నుంచి 4 రోజుల పాటు వన జాతర
- రాష్ట్రం నలుమూలల నుంచి మేడారానికి వస్తున్న భక్తులు
- వన జాతరకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- దాదాపు కోటిన్నర మంది భక్తులు వస్తారనే అంచనాతో ఏర్పాట్లు



మేడారం

మేడారం మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రేపటి నుంచి 4 రోజుల పాటు జరగనున్న వన జాతరకు సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే రాష్ట్రం నలుమూలల నుంచి మేడారానికి వాహనాలు వరుస కడుతుండగా, రోజుకు వేలాది మంది ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. రేపు సాయంత్రం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల రాకతో మహా జాతర మొదలు కానుంది.

- మిగతా3లో



## బంగ్లాదేశ్ జైలు నుంచి 23 మంది భారత మత్స్యకారుల విడుదల

- విశాఖ వాసులు కూడా!
- బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించడంతో గత ఏడాది అక్టోబర్‌లో 23 మంది అరెస్టు
- అరెస్టైన వారిలో 9 మంది విశాఖపట్నం మత్స్యకారులు
- భారీ భద్రతతో మోంగ్లా సీపోర్ట్‌కు తరలింపు

తమ ప్రభుత్వం ప్రజల కోసమే

# పని చేస్తోంది

- ఒంటినిండా విషం నింపుకుని కాంగ్రెస్ పట్ల విషం చిమ్ముతున్నారు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- బీఆర్ఎస్ నేతలపై పొంగులేటి ఫైర్
- అధికారం కోల్పోయిన తర్వాత అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని మండిపాటు
- రాబోయే ఏప్రిల్ నెలలో మళ్లీ కొత్త ఇళ్లు మంజూరు చేస్తాం
- ఆ తర్వాత మరో మూడు దఫాలుగా ఇళ్లు మంజూరీ చేస్తాం



## వాడెవడో అర్జెంటినా నుంచి మెస్సీ వస్తే సింగరేణికి ఏం సంబంధం?

- రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఆగ్రహం
- మెస్సీ వచ్చినప్పుడు సింగరేణి నుంచి రూ.10 కోట్లు ఖర్చు చేశారని ఆరోపణ
- కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని విమర్శ
- సింగరేణి కార్మికుల కష్టాన్ని మెస్సీ కార్యక్రమానికి ఖర్చు చేశారని మండిపాటు





## ఎన్నికల వేళ భారత్‌పై పాక్ కరెన్సీ దాడి

- ఎన్నికల ముందు దేశంలోకి కోట్ల నకిలీ నోట్లను పంపేందుకు డీ-కంపెనీ కుట్ర
- పాకిస్థాన్‌లో ముద్రించి బంగ్లాదేశ్, నేపాల్ మార్గాల ద్వారా భారత్‌కు తరలింపు
- అసలు నోట్లను పోలిన నాణ్యతతో ప్రింటింగ్.. గుర్తించడం అసాధ్యమని నిపుణుల అంచనా
- పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా సరిహద్దుపై ప్రత్యేక నిఘా.. ఎన్నికలు జరిగే రాష్ట్రాలే లక్ష్యం
- బంగ్లాదేశ్ సముద్ర మార్గం ద్వారా భారీగా కరెన్సీ చేరవేస్తున్నట్లు గుర్తింపు

# డిజిటల్ రూపంలో బడ్జెట్ పత్రాలు



కేంద్ర బడ్జెట్ 2026-27 రూపకల్పన ప్రక్రియ చివరి అంకానికి చేరుకుంది. ఏటా బడ్జెట్ తయారీలో చివరి ఘట్టానికి సూచనగా నిర్వహించే సంప్రదాయ 'హల్వా వేడుక' మంగళవారం నాడు ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో ఉన్న బడ్జెట్ ప్రెస్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. బడ్జెట్ రూపకల్పన ప్రక్రియ ముగింపు దశకు వచ్చిందని, ఇక ప్రింటింగ్ ప్రారంభమవుతుందని ఈ వేడుక సంకేతాన్నిస్తుంది. ఈ వేడుక ముగిసిన వెంటనే బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న కీలక అధికారులు 'లాక్-ఇన్' పీరియడ్‌లోకి వెళతారు. ఫిబ్రవరి 1న పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే వరకు వీరంతా బయటి ప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా పూర్తి ఏకాంతంగా గడుపుతారు. ఫోన్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలకు కూడా దూరంగా ఉంటారు. బడ్జెట్‌కు సంబంధించిన అత్యంత కీలకమైన, రహస్య సమాచారం బయటకు పొక్కకుండా ఉండేందుకు దశాబ్దాలుగా ఈ కఠిన నిబంధనను పాటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌదరి అధికారులకు హల్వాను వడ్డించి, శుభాకాంక్షలు తెలిపారు.

హల్వా వేడుక అనంతరం నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రెస్‌ను సందర్శించారు. అక్కడ బడ్జెట్ పత్రాల ముద్రణకు సంబంధించిన తుది ఏర్పాట్లను సమీక్షించారు. బడ్జెట్ రూపకల్పన, ముద్రణ పనుల్లో నిమగ్నమైన సిబ్బందికి, అధికారుల బృందానికి ఆమె ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ విభాగాల కార్యదర్శులు, బడ్జెట్ తయారీ ప్రక్రియతో సంబంధం ఉన్న ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**డిజిటల్ రూపంలో బడ్జెట్ పత్రాలు**

గత కొన్నేళ్లుగా అనుసరిస్తున్న విధానాన్ని కొనసాగిస్తూ, ఈసారి కూడా బడ్జెట్ పత్రాలన్నీ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేందుకు డిజిటల్ రూపంలో విడుదల చేయనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వార్షిక ఆర్థిక నివేదిక (బడ్జెట్), పద్దుల కేటాయింపులు (డిమాండ్ ఫర్ గ్రాంట్స్), ఆర్థిక బిల్లు వంటి కీలక పత్రాలన్నీ 'యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్' ద్వారా లభిస్తాయి. పార్లమెంటు సభ్యులు, సాధారణ ప్రజలు ఈ యాప్ ద్వారా బడ్జెట్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌లపై అందుబాటులో ఉంది. అలాగే, indiabudget.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా పత్రాలను యాక్సెస్ చేయవచ్చు. అయితే, ఫిబ్రవరి 1న పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే ఈ పత్రాలు యాప్‌లో, వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఎన్నికల వేళ భారత్‌పై పాక్ కరెన్సీ దాడి



భారత్‌లో ఈ ఏడాది వరుసగా జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని, పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న దావూద్ ఇబ్రహీం సిండికేట్ (డీ-కంపెనీ) భారీ కుట్రకు తెరలేపింది. కోట్లాది రూపాయల విలువైన నకిలీ కరెన్సీని దేశంలోకి చొప్పించేందుకు సిద్ధమవుతోందని భారత నిఘా వర్గాలు తీవ్ర హెచ్చరికలు జారీ చేశాయి. దీంతో సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, పాకిస్థాన్‌లో భారీ ఎత్తున నకిలీ భారత కరెన్సీ నోట్లను ముద్రించి, వాటిని బంగ్లాదేశ్, నేపాల్ దేశాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి భారత్‌లోకి అక్రమంగా రవాణా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా ప్రాంతం నకిలీ నోట్ల రవాణాకు ప్రధాన కేంద్రంగా మారినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) అధికారులు గుర్తించారు. బంగ్లాదేశ్ నుంచి పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ మాల్దాకు చేరనుందని, అందుకు స్థానిక నెట్‌వర్క్ సన్నాహాలు చేసుకుంటోందని సమాచారం అందింది. ఈ నకిలీ నోట్లను అత్యంత నాణ్యతతో, అత్యాధునిక యంత్రాలపై ముద్రిస్తున్నారని ఫోరెన్సిక్ నిపుణులు చెబుతున్నారు. అసలు నోట్లలో ఉండే వాటర్‌మార్క్‌ను సైతం పక్కాగా రూపొందిస్తుండటంతో, వీటిని గుర్తించడం దాదాపు అసాధ్యమని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండే కరెన్సీ ప్రింటింగ్ యంత్రాల ద్వారానే వీటిని ముద్రిస్తున్నట్లు ఏజెన్సీలు బలంగా అనుమానిస్తున్నాయి. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇస్లామాబాద్ పట్ల ఇటీవల అనుసరిస్తున్న మెతక వైఖరితో, పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు సముద్ర మార్గం ద్వారా నకిలీ నోట్ల రవాణా సులువుగా మారింది. ఇదే మార్గంలో ఆయుధాలు కూడా చేరుతున్నాయని ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లో మార్చి నుంచి మే మధ్య ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమయంలో భద్రతా సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉంటారు. ఇదే అదనుగా భావించి, నకిలీ నోట్లను సులభంగా చెలామణి చేయాలని డీ-కంపెనీ ప్లాన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో, ముఖ్యంగా మాల్దా పరిసరాల్లో నిఘాను తీవ్రతరం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కరెన్సీ ఒక్కసారి దేశంలోకి ప్రవేశిస్తే అడ్డుకోవడం కష్టమని, అందుకే సరిహద్దుల్లోనే దీన్ని నిరోధించడం కీలకమని వారు పేర్కొన్నారు.

# ఆ ఉద్యోగుల గ్రాట్యుటీ గందరగోళానికి తెర



కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల (సీపీఎస్ఈ) ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన, ఏకీకృత మార్గదర్శకాలను జారీ చేసింది. గ్రాట్యుటీ అర్హత, చెల్లింపు కాలపరిమితులు, రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితి ఎప్పటి నుంచి వర్తిస్తుందనే అంశాలపై నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఒక ఆఫీస్ మెమోరాండం విడుదల చేసింది. గ్రాట్యుటీ చెల్లింపుల చట్టం-1972కు చేసిన సవరణల నేపథ్యంలో 2017, 2018లో జారీ చేసిన పలు సూచనలను, వివరణలను క్రోడీకరించి ఈ తాజా మార్గదర్శకాలను రూపొందించినట్లు డీపీఈ తెలిపింది. సీపీఎస్ఈలలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్‌లు, నాన్-ఎగ్జిక్యూటివ్‌లు సహా అందరు ఉద్యోగులకు ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొంది.

**2018 మార్చి 29 నుంచి రూ. 20 లక్షలు తప్పనిసరి**

గ్రాట్యుటీ చెల్లింపు చట్టం-1972కు 2018లో సవరణలు చేసి, గ్రాట్యుటీ గరిష్ఠ పరిమితిని రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచుతూ కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సవరించిన నిబంధనలు 2018 మార్చి 29 నుంచి అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం 2018 మార్చి 29 లేదా ఆ తర్వాత ఉద్యోగ విరమణ చేసిన లేదా గ్రాట్యుటీకి అర్హులైన సీపీఎస్ఈ ఉద్యోగులందరికీ రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితి వర్తిస్తుంది. ఇది చట్టబద్ధమైన నిబంధన కాబట్టి, సంస్థల ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా ఈ మొత్తాన్ని తప్పనిసరిగా చెల్లించాలని డీపీఈ తన మెమోరాండంలో స్పష్టం చేసింది.

**గత కాలానికి వర్తించే నిబంధనలు**

అయితే, 2017 జనవరి 1 నుంచి 2018 మార్చి 28 మధ్య కాలానికి సంబంధించిన గ్రాట్యుటీ చెల్లింపులు ఆయా సంస్థల ఆర్థిక స్థోమతపై ఆధారపడి ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది. 2017లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ కాలంలో ఐడీఏ పే స్కేల్‌లో వేతన సవరణ పొందిన ఎగ్జిక్యూటివ్‌లు, నాన్-యూనియనైజ్డ్ సూపర్‌వైజర్లకు వారి సంస్థ ఆర్థిక భారాన్ని మోయగలదా? లేదా? అనే అంశాన్ని బట్టి గ్రాట్యుటీ చెల్లింపులు జరపడానికి అనుమతించారు.

**7వ వేతన సంఘం సిఫార్సులు వర్తించవు**

సీపీఎస్ఈ ఉద్యోగులలో తరచూ తలెత్తే ఒక ముఖ్యమైన అనుమానాన్ని కూడా డీపీఈ నివృత్తి చేసింది. 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ పరిమితిని 2016 జనవరి 1 నుంచి రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచారు. అయితే, ఈ పెంపు సీపీఎస్ఈ ఉద్యోగులకు వర్తించదని కేంద్రం తేల్చి చెప్పింది. సీపీఎస్ఈ ఉద్యోగులు ఈ ప్రయోజనాన్ని 2016 జనవరి 1 నుంచి క్లెయిమ్ చేసుకోవడానికి వీలులేదని స్పష్టం చేసింది. ఈ ఏకీకృత మార్గదర్శకాలను అన్ని సీపీఎస్ఈలు కచ్చితంగా పాటించేలా చూడాలని, వాటి పరిధిలోని సంస్థలకు ఈ సమాచారాన్ని చేరవేయాలని అన్ని పరిపాలనా మంత్రిత్వ శాఖలను, విభాగాలను డీపీఈ ఆదేశించింది.

# ప్రపంచంలోని అత్యంత కీలక ఇంధన మార్కెట్‌లలో భారత్ ఒకటి



ఇరుదేశాల మధ్య వాణిజ్యం, కీలక ఖనిజాలు, ఇంధనం తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించే దిశగా భారత్-కెనడా దేశాలు అడుగులు వేస్తున్నాయి. అందులో భాగంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న కెనడా ఇంధన మంత్రి టిమ్ హడ్గ్‌సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని అత్యంత కీలకమైన ఇంధన మార్కెట్‌లలో ఒకటిగా భారత్ అభివృద్ధి చెందుతోందని హడ్గ్‌సన్ వ్యాఖ్యానించారు. ఇంధన రంగంలో కెనడా సూపర్ పవర్ కావాలంటే భారత్‌తో వ్యాపారం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను, ఎనర్జీ ట్రేడ్‌ను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చమురు, గ్యాస్ వాణిజ్యాన్ని విస్తరించడం కోసం ఒట్టావా నుంచి భారత్‌కు ముడి చమురు, పెట్రోలియం, సహజ వాయువులను రవాణా చేయడానికి కెనడా సిద్ధంగా ఉందని టిమ్ హడ్గ్‌సన్ తెలిపారు. కెనడా మంత్రితో చర్చల అనంతరం భారత పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి మీడియాతో మాట్లాడారు.

ఇరుదేశాల మధ్య పలు వాణిజ్య ఒప్పందాలపై చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపారు. హైడ్రోజన్, బయో ఇంధనాలు, బ్యాటరీ నిల్వ, కీలకమైన ఖనిజాలు, విద్యుత్ వ్యవస్థలు, ఇంధన పరిశ్రమలో కృత్రిమ మేధస్సు వాడకం వంటి విషయాలపై దృష్టిపెట్టామని చెప్పారు. 2050 నాటికి ప్రపంచ ఇంధన డిమాండ్‌లో మన వాటా 30-35 శాతం పెరుగుతుందని, భారత్ మూడో అతిపెద్ద ఇంధన మార్కెట్‌గా నిలుస్తుందని అన్నారు.

## బంగ్లాదేశ్ జైలు నుంచి 23 మంది భారత మత్స్యకారుల విడుదల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖకు చెందిన 9 మందితో సహా 23 మంది భారతీయ మత్స్యకారులు బంగ్లాదేశ్ జైలు నుంచి విడుదలయ్యారు. వీరు గత కొంతకాలంగా బాగేర్‌హట్ జైలులో ఉంటున్నారు. జైలు అధికారులు ఈరోజు మధ్యాహ్నం 11 గంటలకు వారిని బంగ్లాదేశ్ కోస్ట్ గార్డుకు అప్పగించారు. ఈ సమయంలో భారత హైకమిషన్, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు, పోలీసులు, జిల్లా పరిపాలన ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హాజరయ్యారు. కోస్ట్ గార్డు సిబ్బంది విడుదలైన మత్స్యకారులను భారీ భద్రతతో మోంగ్లా సీపోర్ట్ కు తీసుకువెళ్లారు. గురువారం వారిని బంగ్లాదేశ్-భారత్ సముద్ర సరిహద్దు మధ్యలో ఇండియన్ కోస్ట్ గార్డుకు అప్పగించే అవకాశం ఉంది. అక్టోబర్ 2025లో ఈ మత్స్యకారులు బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించడంతో ఆ దేశ అధికారులు వారిని అరెస్టు చేశారు. రెండు దశల్లో ఈ మత్స్యకారులు అరెస్టయ్యారు. బంగ్లాదేశ్ నావికాదళం మొదటిసారి 14 మందిని, రెండోసారి 9 మంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుంది. నాటి నుంచి వీరు బాగేర్‌హట్ జైల్లో ఉన్నారు.

## యాసిడ్ దాడి నిందితుల ఆస్తులు ఎందుకు వేలం వేయకూడదు



యాసిడ్ దాడి ఘటనల్లో బాధితులకు సాయం అందించేందుకు అవసరమైతే నిందితుల ఆస్తుల్ని ఎందుకు వేలం వేయకూడదో చెప్పాలని రాష్ట్రాలను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. బాధితులకు పునరావాసం, పరిహారం, చికిత్స వంటి వాటికోసం ఈ ఆస్తిని వాడుకోవచ్చు కదా అని సుప్రీం కోర్టు సూచించింది. యాసిడ్ దాడిలో గాయపడి, కోలుకున్న షహీన్ మాలిక్ అనే మహిళ 2009లో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ దీనిపై స్పందించింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. యాసిడ్ దాడి బాధితులకు కనీస పరిహారంగా అందిస్తున్న రూ.3 లక్షలు సరిపోవని వ్యాఖ్యానించింది. ఈ పరిహారం పెంచేందుకు అవసరమైతే నిందితుల ఆస్తుల్ని జప్తు చేసి, వేలం ఎందుకు వేయకూడదో చెప్పాలని సూచించింది. యాసిడ్ దాడి ఘటనల్లో నిందితులకు అత్యంత కఠినమైన శిక్షలు వేయడం ద్వారా ఈ తరహా నేరాల్ని నియంత్రించాలని కోర్టు అభిప్రాయపడింది. కోర్టు వ్యాఖ్యల ప్రకారం.. ప్రస్తుతం అందిస్తున్న మూడు లక్షల కనీస పరిహారం బాధితుల చికిత్స కోసం సరిపోదు. కొందరికి జీవిత కాల చికిత్స అవసరం. అలాగే పరిహారం, పునరావాసం వంటికి కూడా ఈ డబ్బులు సరిపోవు. అందుకే పరిహారం పెంచాలని, నిందితుల ఆస్తుల్ని జప్తు చేసి, వేలం వేసే విషయం గురించి ఆలోచించాలని సూచించింది. ప్రతి బాధితురాలి కేసు వాదించేందుకు హైకోర్టులో టాప్ లాయర్‌ను నియమించాలని కూడా ఆదేశించింది. తాను యాసిడ్ దాడి కేసులో 16 ఏళ్లుగా పోరాడుతున్నానని, తనకు న్యాయం జరగలే దని, నిందితులంతా కింది కోర్టుల్లోనే విడుదలయ్యారని బాధితురాలు కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఈ పోరాటంలో తాను జీవితంలో ఎంతో విలువైన సమయాన్ని కోల్పో యానని చెప్పింది. దీనిపై స్పందించిన కోర్టు తాజా సూచనలు చేసింది. అలాగే వివిధ రాష్ట్రాల్లో ఉన్న యాసిడ్ దాడి కేసుల వివరాలు, బాధితుల వివరాలు, నిందితులకు పడ్డ శిక్ష వంటి వివరాలు సమర్పించాలని రాష్ట్రాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది.

## భారత్ ఒక వరల్డ్ పవర్... రిపబ్లిక్ డే సందేశం పంపించిన పుతిన్

**77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత్‌కు పుతిన్ శుభాకాంక్షలు**

**ప్రపంచ అగ్రశ్రేణి శక్తుల్లో భారత్‌కు సరైన స్థానం ఉందని వ్యాఖ్య**

**గతేడాది డిసెంబర్‌లో మోదీతో భేటీని గుర్తు చేసుకున్న రష్యా అధ్యక్షుడు**

**ఇరు దేశాల బంధం న్యాయమైన బహుళ ధ్రువ ప్రపంచానికి దోహదపడుతుందన్న ఆశాభావం**

**భారత్-రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని ధీమా**

భారత్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై భారత్‌కు విశేష గౌరవం ఉందని, ప్రపంచంలోని అగ్రగామి శక్తులలో భారత్ సముచిత స్థానాన్ని ఆక్రమించిందని ఆయన కొనియాడారు. ఈ మేరకు ఆయన పంపిన సందేశంలో భారత్ సాధిస్తున్న ప్రగతిని ప్రశంసించారు. "సామాజిక, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోంది. ప్రపంచ అగ్రశ్రేణి శక్తులలో భారత్ తన స్థానాన్ని సగర్వంగా నిలబెట్టుకుంది. అంతర్జాతీయ శక్తుల నడుమ అత్యున్నత గౌరవాన్ని సంపాదించుకుంది" అని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 5న తాను భారత పర్యటనకు వచ్చినప్పుడు ప్రధాని మోదీతో జరిపిన ఫలవంతమైన చర్చలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ చర్చలు ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేశాయని పుతిన్ అభిప్రాయపడ్డారు. "ఉమ్మడి కృషితో అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని, అలాగే ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై మన భాగస్వామ్యాన్ని విజయవంతంగా కొనసాగిస్తామని నేను విశ్వసిస్తున్నాను. ఇది రష్యా, భారత ప్రజల ప్రయోజనాలకు పూర్తిగా అనుగుణంగా ఉంటుంది. అలాగే, న్యాయమైన బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థ నిర్మాణానికి దోహదం చేస్తుంది" అని పుతిన్ ధీమా వ్యక్తం చేశారు. మీకు సంపూర్ణ ఆరోగ్యం, ప్రతి విజయం చేకూరాలని, భారత పౌరులందరికీ సుఖసంతోషాలు, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన ముగించారు. గతేడాది డిసెంబర్‌లో ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్ సమావేశమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఇరు నేతలు ఆర్థికం, రక్షణ, వాణిజ్యంతో సహా పలు రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారత్-రష్యా సంబంధాలు కాలపరీక్షకు నిలిచాయని, తమ స్నేహానికి, భారత్ పట్ల పుతిన్ అచంచలమైన నిబద్ధతకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మందమర్రి,జనవరి27(సూర్యరేఖ) :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఏరియాలోని అన్ని గనులు విభాగాలలో మంగళవారం యూనియన్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించగా ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గని యూనియన్ పిట్ కార్యదర్శి వీరారెడ్డి యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి,అనంతరం యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి,కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు జె రవీందర్ లు మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా..లేకున్నా..తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) ఎల్లప్పుడు కార్మికులకు అండగా ఉంటూ,వారి సమస్యలు పరిష్కరించడానికి హక్కుల సాధనకు కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బడికెల సంపత్ బత్తుల శ్రీనివాస్,భూపెల్లి కనకయ్య, సీపెల్లి రాజలింగు రవి యాదవ్ మధు సుధన్ రెడ్డి కొంగల తిరుపతి రెడ్డి బోరిగం వెంకటేష్,బర్ల సదానందం పల్లె నర్సింగ్ నల్వల సమ్మయ్య పూసల ఓదెలు,బీరం రాజయ్య,రవి వర్మ,తొగరి వెంకన్న మొగురం శ్రీనివాస్,వొద్దం సాగర్,సంగర్తి సంతోష్,తొగిరి లింగమూర్తి,ఎండి ముస్తఫా,అందే శ్రీకాంత్,బెల్లం అరుణ్,మంత్రి మహేష్ కుమార్ ఫిల్టర్ బెడ్ శేఖర్,రామ్ శేఖర్,ముల్కల రమేష్ సంగి రవి,రవికాంత్,రంజిత్,కాంపల్లి సుధాకర్ శ్రీనివాస్,శనిగారపు వరుణ్,వంశీ, సన్ను పి రమేష్,సాగర్,శివ నాయక్,బొడ్డు మల్లేష్,తోట శ్రీనివాస్,పోలు సంపత్,సతిని రాజేందర్ శ్రీకాంత్ బుడుమల్ల రాజయ్య రమేష్,సాయి క్రిష్ణ, సెంట్రల్ నాయకులు,అన్ని గనుల ఫిట్ కార్యదర్శిలు,అన్ని డిపార్ట్మెంట్ ల నాయకులు,వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు బిఆర్ఎస్,టీబీజీకేఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం ఈ-డ్రైవ్ సబ్సిడీ పొడిగించాలని కోరుతున్న ఈవీ టూ-వీలర్ కంపెనీల

దేశీయ ఎలక్ట్రిక్ టూవీలర్ తయారీ కంపెనీలు కేంద్ర ప్రభుత్వం ముందు కీలక ప్రతిపాదన చేశాయి. ఈవీ విక్రయాలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద అందించే సబ్సిడీలను పొడిగించాలని కోరాయి. ఈ పథకం మార్చితో ముగియనున్న నేపథ్యంలో కంపెనీ ఈ మేరకు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాయి. ఈవీ విభాగంలో సబ్సిడీలను కొనసాగించడం వల్ల కొనుగోలుదారులు, ముఖ్యంగా తక్కువ ధరలో కొనాలని భావించే వారికి సహాయపడుతుందని కంపెనీ చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా ఈవీలకు అధిక గిరాకీ ఉన్నప్పటికీ, సబ్సిడీ ఆగిపోవడం వల్ల అమ్మకాలపై ప్రభావం ఉండొచ్చని భావిస్తున్నాయి. ఫలితంగా భవిష్యత్తులో పెట్టుబడులపై ఒత్తిడి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నా యి. సబ్సిడీల కారణంగా మొదటిసారి వాహన కొనే చాలామంది పెట్రోల్ వాహనాల కంటే ఎలక్ట్రిక్‌కే ఎక్కువగా ఎంచుకున్నారని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. సబ్సిడీలు తొలగిస్తే, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ఆన్-రోడ్ ధర రూ. 6,000 నుంచి రూ. 12,000 వరకు పెరుగుతాయి. ఈ పెరుగుదల వల్ల కొందరు కస్టమర్లు పెట్రోల్ వాహనాలను కొనేందుకు ఇష్టపడతారని కంపెనీలు వివరించాయి. బ్యాటరీలు, నియంత్రణ ఖర్చులు ఇప్పటికే ఎక్కువగా ఉన్నందున తాము ఈ ఖర్చును భరించలేమని చెబుతున్నాయి. ఫ్యాక్టరీలు, డీలర్‌షిప్‌లు, స్థానిక తయారీకి తగినట్టు ఈ ఏడాది పాలసీ పరంగా మద్దతుండాలని కంపెనీ వెల్లడించాయి.

## భారత్‌లో డ్రీమ్‌లైనర్‌లకు మంచి భవిష్యత్తు

ఒకేసారి 200-300 మంది ప్రయాణికులను, నాన్‌స్టాప్‌గా 15,000 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాలకు చేరవేయగలిగే పెద్ద విమానం డ్రీమ్‌లైనర్ (బోయింగ్ 787) లకు భారత్‌లో మంచి భవిష్యత్ ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందని అమెరికా విమాన తయారీ సంస్థ బోయింగ్ అంచనా వేసింది. సమీప భవిష్యత్తులో కంపెనీ మంచి వృద్ధి సాధించనుందని బోయింగ్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు సలీల్ గుప్తే తెలిపారు. భారత్- అమెరికా మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. భారత ఏరోస్పేస్ రంగ పారిశ్రామికీకరణ లక్ష్యంగా ఇరు దేశాలు ముందుకు వెళు_న్నాయని అన్నారు. స్వల్పకాలిక సవాళ్లలో కొన్నింటిని అధిగమిస్తామనే ధీమాను సలీల్ వ్యక్తం చేశారు.గత ఏడాది జూన్‌లో అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్తున్న ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురై, వందల మంది మరణించిన విషయం తెలిసిందే.

## లారీ డ్రైవర్ ది విజయవాడలోని కృష్ణలంక తెలియ వచ్చింది. డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో కల్లూరు లోని ప్రాంతీయ వైద్యశాల కు తరలించారు.

**కల్లూరు లోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై లారీ అతివేగం అజాగ్రత్త అతిమద్యాన్ని సేవించి డ్రైవర్ డ్రైవింగ్ చేయటంతో లారీ పల్టీ కొట్టడం దీంతో విద్యుత్ సరఫరా అంతరాయం**



**ఖమ్మం,జనవరి27(సూర్య రేఖ) :** ఖమ్మం జిల్లా కల్లూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం వలన అంధకారంలో గ్రామాలు ఉన్నాయి త్వరితగతిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారి తెలిపారు.డ్రైవర్ నాగ చైతన్య తండ్రి పేరు అప్పలరాజు కృష్ణలంక విజయవాడ మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసర వాహనంలో తరలించినట్లు వైద్య విధాన పరిషత్ సిబ్బంది తెలిపారు.

# ఒక తల్లి చెప్పే మాటే కుటుంబ ప్రాణాలకు కవచం



**వనపర్తి :** రోడ్డు ప్రమాదాల నివారణలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని వనపర్తి జిల్లా సునిత రెడ్డి,, అన్నారు. పెద్దమందడి జనవరి -27 రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “అలైవ్ ? అరైవ్” కార్యక్రమంలో భాగంగా 10వ రోజు మంగళవారం ఉదయం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతువేదికలో, అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలు, పాత్రికేయులు, పోలీసులకు హెల్మెట్ ప్రాముఖ్యత మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ వారి సహకారంతో 65 హెల్మెట్లను పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కుటుంబంలో పిల్లలు, భర్తలు, అన్నదమ్ములు సురక్షితంగా ఇంటికి చేరాలంటే మహిళలు వారికి హెల్మెట్ వినియోగంపై నిరంతరం గుర్తుచేయాలన్నారు.హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా, కుటుంబ ఆనందాన్ని కాపాడే భద్రతా కవచమని మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామస్థాయిలో రోడ్డు భద్రత సందేశాన్ని విస్తరించాలని, తమ కుటుంబాలతో పాటు సమాజాన్ని కూడా ప్రమాదాల నుంచి రక్షించాలన్నారు.అమ్మ మాటలోనే భద్రత ఉంది భార్య సూచనలోనే భర్త జీవితం ఉంది పిల్లల చిరునవ్వుల కోసం హెల్మెట్ తప్పనిసరని హెల్మెట్ ధరించమని అడగడం హెల్మెంట్ ధరించకుండా వెళ్లనివ్వడం ప్రమాదమని. రెండు చక్రాల వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా కుటుంబ ప్రాణాలను కాపాడే భద్రతా కవచమని అన్నారు.మహిళలు తమ భర్తలు, పిల్లలు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపకుండా కచ్చితంగా గుర్తుచేయాలని, అదే నిజమైన కుటుంబ బాధ్యతని భర్త బయటకు వెళ్లేటప్పుడు హెల్మెట్ ఉందా అని అడగడం భార్య ప్రేమ?పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించడం తల్లి బాధ్యతని హెల్మెట్ ధరించమని చెప్పడం ఒక మాట కాదు కుటుంబాన్ని ప్రమాదాల నుంచి కాపాడే భద్రతని ఎస్పీ అన్నారు.

## విండీస్ వీరుడి విధ్వంసం.. కేవలం 49 బంతుల్లోనే శతకం



క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో టీ20 లీగ్ ప్రారంభమైంది. వరల్డ్ లెజెండ్స్ ప్రో టీ20 లీగ్ పేరిట భారత్‌లో అరంగేట్రం చేసిన ఈ లీగ్.. నిన్ననే (జనవరి 26) మొదలైంది. ఈ లీగ్‌లో మొత్తం ఆరు ప్రాంచైజీలు (ఢిల్లీ వారియర్స్, దుబాయ్ రాయల్స్, గుర్‌గ్రామ్ థండర్స్, మహారాష్ట్ర టైకూన్స్, పూణే పాంథర్స్, రాజస్థాన్ లయన్స్) పాల్గొంటున్నాయి. పది రోజుల పాటు జరిగే ఈ లీగ్‌లో మొత్తం 18 మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ లీగ్‌లో హర్భజన్ సింగ్, శిఖర్ ధవన్, ఇర్ఫాన్ పఠాన్, షేన్ వాట్సన్, డేల్ స్టెయిన్ తదితర 90 మంది దిగ్గజాలు పాల్గొంటున్నారు. లీగ్‌లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఢిల్లీ వారియర్స్, దుబాయ్ రాయల్స్ తలపడ్డాయి. ప్రారంభ మ్యాచ్‌లో విధ్వంసకర శతకం నమోదైంది. ఢిల్లీ వారియర్స్‌కు ఆడుతున్న విండీస్ ఆటగాడు చాడ్విక్ వాల్టన్ కేవలం 49 బంతుల్లోనే శతక్కొట్టాడు. ఫలితంగా అతని జట్టు దుబాయ్ రాయల్స్‌ను 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్స్.. పీటర్ ట్రెగో (60), కిర్క్ ఎడ్వర్డ్స్ (41), అంబటి రాయుడు (36), కెప్టెన్ శిఖర్ ధవన్ (26) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. యూసఫ్ పఠాన్ (2), రిషి ధవన్ (7) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. వారియర్స్ బౌలర్లలో సుభోత్ భాటి 3, హర్భజన్ సింగ్ 2, ఇసురు ఉడాన ఓ వికెట్ తీశారు. అనంతరం 197 పరుగుల లక్ష్యాన్ని వారియర్స్ సునాయాసంగా ఛేదించింది. చాడ్విక్ వాల్టన్ (62 బంతుల్లో 128; 14 ఫోర్లు, 8 సిక్సర్లు) అజేయ మెరుపు శతకంతో వారియర్స్‌ను కేవలం 16.3 ఓవర్లలోనే విజయతీరాలకు చేర్చాడు. అతనికి మరో ఓపెనర్ శ్రీవట్స్ గోస్వామి (56) సహకరించాడు. వారియర్స్ కోల్పోయిన ఏకైక వికెట్ పియుశ్ చావ్లాకు దక్కింది.

## ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎస్ఎల్ఎన్ ఫౌండర్ సందేలా విక్రమ్



**రాయికల్,జనవరి27(సూర్య రేఖ) :**గణతంత్ర దినోత్సవశీ సందర్భంగా రాయికల్ ఇంద్రానగర్ కాలనీ ప్రైమరీ స్కూల్లో స్నేహం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఎల్ఎన్ కంప్యూటర్స్ జగిత్యాల్,రాయికల్ సహకారంతో క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు సుమారు 50 మందికి గిఫ్ట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ సందెల విక్రమ్ స్కూల్ సిబ్బంది,ట్రస్ట్ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సెంటర్ వద్ద బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన: సిఐ రామ్ లాల్



**ధన్వాడ,జనవరి27(సూర్య రేఖ)** బుధవారం నుండి ప్రారంభమయ్యే మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని మక్తల్ సీఐ రామ్ లాల్,ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఈ నాగ శివలు కలిసి పరిశీలించారు.మక్తల్ లో మొత్తం 16 వార్డులకు ఎన్నికలు జరగనున్నగా నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.నామినేషన్ కేంద్రం వద్ద ఉన్న పోలీసులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా 100 మీటర్ల పరిధి నియమాలను పాటించాలని,అనుమతి లేకుండా ఎవరిని అనుమతించ రాదని సీఐ సూచనలు చేశారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని స్పష్టంగా తెలిపారు.

## బెల్లంపల్లి రేంజ్ పరిధిలో చుక్కల దుప్పి అక్రమ వేట

**అదుపులో 13 మంది నిందితులు**



**బెల్లంపల్లి,జనవరి27(సూర్య రేఖ) :** బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలో వేర్వేరు ప్రాంతాల్లో చుక్కల దుప్పిని అక్రమంగా వేటాడిన రెండు ఘటనలకు సంబంధించి మొత్తం 13 మంది నిందితులను అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్ తెలిపారు.మొదటి ఘటన లింగాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది.అక్కడ చుక్కల దుప్పిని అక్రమంగా వేటాడిన ఘటనలో బట్వాన్‌పల్లి లంబాడి తండ గ్రామానికి చెందిన 9 మంది నిందితులను అదుపులోకి తీసుకొని,వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.అలాగే రెండో ఘటన కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలో నమోదైంది.ఈ ఘటనలో కూడా చుక్కల దుప్పిని అక్రమంగా వేటాడినట్లు నిర్ధారణ కావడంతో,అదే గ్రామానికి చెందిన మరో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.ఈ దాడి కార్యక్రమంలో కే.గౌరీ శంకర్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్,ఈ.శ్రీనివాస్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్),ఆర్.శంకర్ రాథోడ్,ఈ.శ్రీధర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు),సిహెచ్.సమ్మయ్య అనిమల్ ట్రాకర్),టి.సుమన్ డ్రైవర్ తదితర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహించేందుకు నోడల్ అధికారులు


**సిద్దిపేట :** హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ మున్సిపాలిటీలకు నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి-జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని మంగళవారం జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మున్సిపల్ ఎన్నికలలో అధికారులు అంకితభవంతో పనిచేసి ఎలాంటి తప్పులకు తావు లేకుండా మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

# శ్రీశైలం దర్శనం ముగించుకొని స్వగ్రామానికి చేరుకున్న భక్తులు



**కొల్చారం,జనవరి27(సూర్యరేఖ)** శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం..హరహర మహదేవ శంభో శంకరా అంటూ భక్తుల గొంతులతో మారుమ్రోగుతూ నల్లమల అడవులలో కొండగుట్టల మధ్య గల శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రం..మెలికలు తిరుగుతూ, లోయలు దాటుతూ దట్టమైన అరణ్యాల మధ్య భక్తజనులను బ్రో చేందుకు వెలసిన పరమేశ్వరుని దివ్యధామం అయిన శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి. స్వామి దర్శనార్థమై ప్రతి ఏటా 26 జనవరిన వెళుతున్న క్రమంలో భాగంగా సోమవారం మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం నుండి యువత, భజన మండలి భక్తులు, ప్రజా ప్రతినిధులు జూలకంటి నాగేందర్ కండక్టర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు. నల్లమల లోతట్టు ప్రాంతమైన భౌరాపూర్ చెరువు వద్ద వెలసిన భ్రమరాంబ అమ్మవారికి రెడ్డిరాజులు విష్ణుకుండినులు, చాళుక్యుల కాలంలో గుడి నిర్మించినట్టు చరిత్ర చెప్తున్నది.ఆదివాసీల సోదరి భ్రమరాంబికను శివుడు వివాహం చేసుకున్నందున చెంచు గిరిజనులు శివుడిని బావగా పిలుచుకొంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. మహాశివరాత్రి రోజున పూర్వం నుంచి చెంచులే ప్రత్యేకంగా శివపార్వతులకు కల్యాణంచేసే పద్ధతి నేటికీ కొనసాగుతున్నది.ఆ కాలంలోనే ఈ ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చేవారు. శ్రీశైలంలో వెలిసిన మల్లికార్జున ఆలయం ప్రాచుర్యంలోకి రావడంతో భక్తులు శివరాత్రి సందర్భంగా అక్కడికి వెళ్తున్నారు. ఈ ఆలయంలో పాండవులు శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు దర్శించుకుని పూజలు చేసారని చరిత్ర చెబుతుంది.శ్రీశైల దేవస్థానాన్ని రక్షించడానికి కొందరు రాజులు ఆలయం చుట్టూ కోటలాంటి పటి ష్ఠ కట్టడము నిర్మించారు.నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు,సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు.శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది,అష్టాదశ శక్తి పీఠములలో ఆరవది,దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది.ఇంతటి మహత్తర శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు మహిళలు వెళ్లడంతో భక్తులు ప్రజలు హర్షిస్తున్నారు.ఇప్పటికే పురాతన ఆలయాలే కాకుండా నూతనంగా రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం పూర్తి కాగా పెద్దమ్మ, తిరుమలేషుని ఆలయాలు నూతనంగా నిర్మాణం అవుతున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో కొల్చారం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లుతుంది. కొల్చారం నుండి అశోక్ గౌడ్,సార సుదర్శన్,రాజిరెడ్డి స్వామిల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాజగౌడ్, నాగభూషణం,రామకృష్ణ గౌడ్,ఆర్కేల నాగరాజు, లష్మినారాయణ గౌడ్,దుర్గప్రసాద్ గౌడ్,కమ్మరి కృష్ణ మూర్తి, ఆగమయ్య,చలం రాములు,చింతల రామానుజం భరత్ గౌడ్,వనమాల అనిల్ పార్తిగారి శేఖర్, వడ్డేరాజు,ఆశన్నగారి అంజయ్య నేరల్ల సత్యనారాయణ,నేరల్ల మల్లయ్య,నాగరాజు స్వామి, సంజీవ్ రావు,ఆకుల సిద్దిరాములు,పాంద్ర శ్రీనివాస్, లంబాడి శ్రీను,గంధం కృష్ణ,ఎండుగుల యాదగిరి,శ్రీధర్ గౌడ్,మ్యాదరి సత్యనారాయణ, తెనుగు సహాదేవ్,కోటయ్య,సంగయ్య,చాకలి శ్రీను, శ్రీశైలం మల్లిఖార్జునస్వామి,మహానంది,యాగంటి, జోగులాంబ వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకొని టూర్ ను ముగించుకొని భగవంతుని కరుణాకటాక్షలతో తిరిగి కొల్చారం చేరుకున్నారు.

# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి





**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**మంచిర్యాల,జనవరి27(సూర్యరేఖ)** రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డి.జి.పి.శివధర్ రెడ్డి,ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు,జిల్లా అదనపు కలెక్టర్లు పోలీసు ఉన్నతాధికారులు,ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ...రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని,నామినేషన్ ప్రక్రియ పోలింగ్ కేంద్రాలు,ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు,కౌంటింగ్ కేంద్రాలు జోనల్, నోడల్ అధికారులు,పర్యవేక్షణ బృందాలు పిఓలు ఎపిఓలు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు నామినేషన్ కేంద్రాలు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు,సామాగ్రి,బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు,నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు,బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22వార్డులు లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు,జోనల్ అధికారులు,రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు పిఓలు,ఓపిఓల నియామకం, శిక్షణ,ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ స్థానం సాధించిన ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల,జనవరి27(సూర్య రేఖ) :**సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 23 వరకు నిర్వహించిన దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కడకుంట్ల అభయ్ రాజ్ తయారుచేసిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్ అభయ్ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము,పీఆర్టీయూ టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనంద్ రావు,యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు పొన్నం రమేష్,రాయికల్ మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగరాజం,రాపర్తి నరసయ్య,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు.

## చిన్న ఘనపూర్ ఐఎమ్ఎల్ డిపో హమాలీ పని వారసత్వాన్ని ఆపివేయాలి...

**- చిన్న ఘనపూర్ యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు..**




**కొల్చారం,జనవరి27(సూర్య రేఖ):** మెదక్ జిల్లా కొల్చారం మండలం పరిధిలోని చిన్న ఘనపూర్ ఐఎంఎల్ డిపోలో హమాలీ పని వారసత్వంగా నడుస్తుందని చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన యువజన సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి వారసత్వం పని ఆపాలని,చిన్న గణపురంలో ఉన్న నిరుద్యోగ యువకులకు అవకాశం ఇవ్వాలని యువజన సంఘాల నాయకులు జిల్లా అధికారులను కోరుతున్నారు.ఐఎంఎల్ డిపోలో జరుగుతున్న అక్రమాల గురించి సూర్య రేఖ దినపత్రిక చిన్న ఘనపూర్ గ్రామ ప్రజల గురించి వాస్తవాలను వెలికితీస్తుంది.కానీ ఇప్పటివరకు జిల్లా యంత్రాంగం,మెదక్ జిల్లా కలెక్టర్,మెదక్ జిల్లా ఎక్సైజ్ అధికారులు ఇప్పటివరకు స్పందించక పోవడం ఎంతవరకు సమంజసమని చిన్న ఘనపూర్ గ్రామ యువజన సంఘం నాయకులు ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే జిల్లా అధికార యంత్రాంగం స్పందించి జరుగుతున్న వారసత్వాన్ని ఆపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## శక్తిపీఠం తెలుగు డైరీ ఆవిష్కరణ..




**ధన్వాడ,జనవరి27(సూర్యరేఖ)**శక్తి పీఠం మార్గదర్శకులు బ్రహ్మశ్రీ ఉట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్,శక్తి పీఠం ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా మంగళవారం స్థానిక శక్తి పీఠం ప్రాంగణంలోని స్వామి శాంతానంద సభా మండపంలో శక్తి పీఠం తెలుగు డైరీలను ఆవిష్కరించారు.ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే సంపూర్ణ పంచాంగం హిందూ పండుగలతో కూడిన ఏకైక తెలుగు డైరీ శక్తి పీఠం నుండి వెలువడటం ఈ ప్రాంతవాసులందరికీ గర్వకారణమని ఉట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్ అన్నారు.ఇట్టి కార్యక్రమములో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు దోమ సుధాకర్,నంది రాజశేఖర్,కర్నె గంగాధర్ రెడ్డి , ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి, నారాయణపేట జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకులబాలప్ప,శక్తి పీఠం ఉద్యోగ బృందం,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్






**జగిత్యాల,జనవరి27(సూర్య రేఖ):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆవిష్కరించారు.సమ్మక్క,సారలమ్మ వన దేవతల మేడారం మహా జాతర జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న నేపథ్యంలో దర్శనాలకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.జిల్లా నుంచి ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.వన దేవతల దర్శనాలకు వెళ్లే భక్తులు జాగ్రత్తగా వెళ్లి భక్తి శ్రద్ధలతో దేవతల కృప పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి కె.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ కు అవార్డు అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు



**రాయికల్,జనవరి27(సూర్య రేఖ) :**77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా రాయికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి ముక్తేశ్వర్ వ్యవసాయ శాఖలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ చేతుల మీదుగా అవార్డు పొందిన ముక్తేశ్వర్ కు రాయికల్ మండలం మూట పెల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి రాజేందర్ రెడ్డి,రాయికల్ సురకంటి రాజ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి గట్టు లక్ష్మీనరసయ్య సింగిరెడ్డి రాజిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# ధన్వాడ పోలీస్ స్టేషన్ ని సందర్శించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్





**బాల్య వివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి..**

**ధన్వాడ,జనవరి27(సూర్యరేఖ)**ఁజిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఆదేశానుసారం లీగల్ సర్వీసెస్ అథారిటీ మంత్లీ క్యాలెండర్ కార్యక్రమంలో భాగంగా ధన్వాడ పోలీస్ స్టేషన్ సందర్శనం చేయడంలో భాగంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మిపతిగౌడ్,కోర్ట్ లైసెన్ ఆఫీసర్ కృష్ణాయ గౌడ్,ధన్వాడ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా స్టేషన్ ఏఎస్.ఐతో బాల్య వివాహాల నిరోధానికి తీసుకుంటున్న చర్యలు బాల కార్మిక వ్యవస్థ గురించి, ఈ మధ్యకాలంలో స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఏమైనా సంఘటనలు జరిగిన విషయం గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఎస్.ఐ. మోహెద్. అబ్దుల్ సమద్ మాట్లాడుతూ వాళ్ళు తీసుకుంటున్న చర్యలతో ఆయా గ్రామాలలో బాల్య వివాహాలు తగ్గినాయని,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చేపడుతున్న న్యాయ అవగాహన సదస్సులతో జనాలలో చైతన్యం బాగా పెరిగిందని తెలియచేసారు.

## కార్యదర్శులను సన్మానించిన ఆలయ పాలకవర్గం..



**నిజాంపేట,జనవరి27(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడలో శ్రీతిరుమలస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజు వేడుకల్లో భాగంగా మండల కార్యదర్శులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి వారిని శాలువాతో సన్మానించారు.దేవదేవుడు ఆ తిరుమనాథ స్వామిని దర్శించుకునే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు.ఆ స్వామివారి అనుగ్రహం మండల ప్రజలపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు హరిఫ్ హుస్సేన్,చంద్రహాస్ స్రవంతి, నాగలక్ష్మి యాదవ లక్ష్మి,భాగ్యలక్ష్మి,మమత,ఆలయ చైర్మన్ రాంరెడ్డి,ముత్యంరెడ్డి,డైరెక్టర్లు బాజా రమేష్ ఎల్లాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## తిప్పనగుల్లలో మద్యపాన నిషేధం..



**నిజాంపేట,జనవరి27(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో మంగళ వారం గ్రామ సర్పంచ్ మంగలిపల్లి మంజుల రమేష్,గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు మద్యపాన నిషేధంపై గ్రామస్తులు అందరూ కలిసి ఏకగ్రీవ తీర్మానం చేశారు.పాలకవర్గ సభ్యులందరూ కలిసి ఎస్సైరాజేష్ కు గ్రామ తీర్మాన పత్రాన్ని అందించారు.గ్రామంలో మద్యపానం నిషేధాన్ని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వర్ణలత రాములు, వార్డు సభ్యులు గంగాధర్,చైతన్య యూత్ అధ్యక్షులు గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దయాకర్, యాదగిరి,దళిత మోర్చా మండల అధ్యక్షులు దొమ్మటరాజు,శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## టీవీ ఛానెల్ డిబేట్‌లో జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలి

**శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ ఫిర్యాదు**

**హైదరాబాద్ :** టీవీ ఛానెల్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అయిన సిరికొండ మధుసూధనాచారి నేతృత్వంలో.. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి చైర్మన్ కలిశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ తన ఫిర్యాదును ఛైర్మన్‌కు అందజేశారు.ఏబీఎన్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఇటీవల ఏబీఎన్‌లో జరిగిన ఓ డిబేట్ సందర్భంగా రవీందర్ రావును గెట్అవుట్ అంటూ అవమానించారు.

# పిడిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పాతపల్లి యువకులు ఎన్నిక



**ధన్వాడ,జనవరి27(సూర్యరేఖ)** పిడిఎస్ తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో 23,24,25 తేదీలలో నిర్వహించడం జరిగింది.ఈ మహాసభలో నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం పాతపల్లి గ్రామం,ఒకే కుటుంబనికి చెందిన అన్నదములు బి,బాలకృష్ణ,బి,మహేష్,లు పిడిఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులుగా బి,బాలకృష్ణ, నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి,మహేష్,లు కొనసాగుతూ అనేక విద్యార్థి ఉద్యమాలలో క్రియాశీలకంగా పనిచేస్తూ,నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారానికై శాస్త్రీయ విద్య,సమానత్వ సమాజం కోసం ఉద్యమాలు చేస్తున్నారు.గతంలో బి,బాలకృష్ణ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేస్తున్న క్రమంలో మక్తల్,ధన్వాడ ప్రాంతాలల్లో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తూ చదువు రీత్యా వరంగల్ కు వచ్చిన తర్వాత కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులుగా కొనసాగుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఒకే కుటుంబం నుండి ఇద్దరు అన్నదమ్ములు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికవ్వడం పట్ల వారి యొక్క గ్రామ ప్రజలు పెద్దలు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.

# మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు చెక్కుల పంపిణీ



**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)** హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు రూ.5 లక్ష చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్య అనేది సమాజాభివృద్ధికి పునాది అని,ముఖ్యంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.పేద,మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకుండా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అని మేయర్ విజయ లక్ష్మి అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి మంచి వైద్యులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు,మహేష్ గౌడ్,రాజుకుమార్,సీతరాముకాలనీ అధ్యక్షుడు రమేశ్ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ ముగిసిన శ్రీతిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు





**నిజాంపేట,జనవరి27(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో వెలసిన శ్రీతిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర బ్రహ్మోత్సవాలు మంగళవారం చివరి రోజు నిత్య హోమం,పూర్ణాహుతి,శతకటాభిషేకం,చక్రతీర్థంతో పాటు స్వామివారికి పవిత్ర గుండంలో చక్ర స్నానాలతో పూర్తి చేసుకుని బ్రహ్మోత్సవాలను ముగించుకున్నామని ఆలయ అర్చకులు వెంకట రామ్మోహన్ శర్మ అన్నారు.ఆ దేవదేవుడు శ్రీతిరుమలనాథ స్వామి అనుగ్రహం మండల గ్రామ ప్రజలపై ఉండాలని,స్వామి వారిని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చప్పెట ముత్యంరెడ్డి,పురోహితులు అరుణ్ శర్మ ఫణీంద్రశర్మ,సంతోష్ శర్మ,ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి,గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,ఉపసర్పంచ్ మహేందర్,డైరెక్టర్లు బాజా రమేష్,తుమ్మల రమేష్,ఎల్లాగౌడ్,కాకి రాజయ్య, రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు కొండాపూర్ గిరిజన గురుకులం క్రీడాకారులు ఎంపిక..



**ధన్వాడ,జనవరి27 (సూర్యరేఖ)** ఈనెల 28 నుండి 31వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్,లో జరగనున్న 69వ జాతీయస్థాయి ఎస్జిఎఫ్ పోటీలకు ధన్వాడ మండలం కొండాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.17 సంవత్సరాల బాలుర నెట్ బాల్ పోటీలకు కొండాపూర్ పిఎం శ్రీగిరిజన గురుకులంలో 9వ తరగతి చదువుతున్న కే.శివ కె.అరుణ్,లు తెలంగాణ రాష్ట్రనుంచి నెట్ బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ క్రీడాకారులు గత ఈనెల16 నుండి 18వరకు ఖమ్మం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టుకు (ఫస్ట్ రన్నర్ ఆఫ్ రెండవ బహుమతి సిల్వర్ మెడల్)సంపాదించుటలో కీలక భూమిక ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ రాజారాం,కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్,పిఈటి ఆంజనేయులు హౌస్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.

## రామంతపూర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)** రామంతపూర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సంధ్య,బీఆర్ఎస్ నేతలు మధుగౌడ్,జెసిబి రాజు,సూరం శంకర్,లతోపాటు అలివేలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...తన ఆహ్వానాన్ని మన్నించి క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తమ సంక్షేమ సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తానన్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...రామంతపూర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు.సంక్షేమ సంఘం అభివృద్ధితోపాటు వివిధ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.

## రామంతాపూర్ లో ఘనంగా భారత్ మాత పూజా గంగా హారతి వేడుకలు..

**బిజెపి సీనియర్ నాయకులు వల్లపు జగన్ యాదవ్**



**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామంతాపూర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద బిజెపి సీనియర్ నాయకులు వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో భారత్ మాత పూజ,గంగా హారతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భరతమాత భారతదేశ మాతృదేవత అని,సాంస్కృతిక వైభవాన్ని,త్యాగ నిరతిని, ఐక్యతను ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.అంతేకాకుండా భరతమాత అనేది భారతదేశం యొక్క ఆత్మ,సంస్కృతి,మరియు ప్రజల కలల,త్యాగాల సమ్మేళనమని,ఆమె గొప్పతనం దేశం గొప్పతనమని,ఆమె పట్ల భక్తి దేశభక్తికి చిహ్నమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,బిజెపి సీనియర్ నాయకులు తాళ్ల బాలకృష్ణ గౌడ్,ఆది సత్యనారాయణ,బొడ్డుపల్లి ముత్యం, ఇటుకల వెంకటేష్,చింతకింది ప్రవీణ్,దర్శనాల సుధాకర్, వేముల వెంకట్ రెడ్డి,రమేష్ నాయక్, తమ్మలి రవి,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,బొడ్డుపల్లి ఆనంద్,రామబ్రహ్మం,శర్మ,వెంపటి రామ్ రాజ్,భరత్, సురేష్,సతీష్,మహిళా నాయకురాలు బండి పద్మ, అంబటి భాగ్యలక్ష్మి, బోగాలా అరుణ,కొండేరు స్రవంతి,సువర్ణషిండే,శీలం సుధా,వీణ,లావణ్య, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వచ్చే సంవత్సరం నుండైనా సరైన సమయానికి క్రిస్మస్ విందులు ఏర్పాటు చేయండి




**చిల్కానగర్ లో ప్రీక్రిస్మస్ విందు కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా**

**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రీక్రిస్మస్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని డివిజన్లోని సంఘ కాపరులు పాస్టర్లు అందరితో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్,న్యూఇయర్ బిలేటెడ్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఆ ప్రభు ఆశీస్సులతో కార్పొరేటర్ అయ్యే అవకాశం కలిగిందని క్రిస్టియన్ సోదరులకు తమ పదవి కాలంలో క్రిస్టియన్ గ్రేవీ ఆడ్ కొరకు అన్ని పనులను పూర్తి చేశానని,ఇంకా ఏమైనా పనులు ఉంటే పనులు చేస్తానని తెలిపారు ఈ జీవితకాలం ఉన్నంతవరకు వారికి రుణపడి ఉంటానని తెలుపుతూ ఆ ప్రభువు ఆశీస్సులు చిలుకానగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్,క్రిస్మస్ సమయాన ప్రతి బడుగు బలహీన వర్గాల పేద కుటుంబాల క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ గిఫ్టులు,క్రిస్మస్ విందులు క్రిస్మస్ కి నెల రోజుల ముందే ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు.కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్టియన్లను, క్రిస్మస్ పండుగను నిర్లక్ష్యం చేస్తూ క్రిస్మస్ కి 15 రోజుల ముందు ఇవ్వాల్సిన క్రిస్మస్ విందులను క్రిస్మస్ పండుగ అయిపోయిన నెల రోజుల తర్వాత ఇవ్వడం చాలా దారుణమని క్రిస్మస్ గిఫ్టులను ఇవ్వడం కూడా రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రకంగా అయితే అన్ని కులాల వారిని సమానంగా చూస్తూ సమయానుసారం ప్రతి ఒక్కరికి పండుగ సందర్భంగా క్రిస్మస్ గిఫ్టులు,క్రిస్మస్ విందులు ఏర్పాటు చేశారు. కనీసం వచ్చే సంవత్సరం నుండైనా క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్మస్ కంటే నెల రోజుల ముందే అందే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వీబీ నరసింహ,మాస శేఖర్ సుందర్,పాస్టర్లు జేమ్స్ రాజు పంతులమ్మ,పీటర్ పాల్,కిరణ్,జాన్,జాకోబ్, నాగయ్య,మరియు క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరామకాలనీలో విస్తృతంగా పర్యటించిన ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి

## అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి..

**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)**ంఅభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని శ్రీరామకాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నానని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. మంగళవారం ఉప్పల్ డివిజన్,లోని శ్రీరామకాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలు రజిత పరమేశ్వర్ రెడ్డి తెలుసుకున్నారు.శ్రీరామకాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా ఆమె దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలను పరిష్కరించాలని మొరపెట్టుకున్నా




రు.కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సిసి రోడ్ల నిర్మాణం పనులు రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.అతిత్వరలో శ్రీరామకాలనీలో మిగిలిన సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం పనులను పూర్తి చేస్తామని కార్పొరేటర్ కాలనీ వాసులకు హామీఇచ్చారు.ఈ కార్యక్రమం హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు రజనీకాంత్ రెడ్డి సత్యనారాయణ, తీగ సుధాకర్,మాశెట్టి రాఘవేంద్ర కన్నమైన నరేష్,రంగ భాస్కర్ గౌడ్ అన్నిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఇస్మాయిల్, షాబుద్దీన్ గుమిదేల్లీ శ్రీనివాస్,కుమ్మరి సాయి,గుమిదేల్లీ శ్రీకర్,తీగ గిరి జగన్ కాలనీవాసులు పాల్గొన్నారు

# వైభవంగా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు



**నోటికి తాళం వేసుకుని పెద్దబోనం సమర్పించిన సాయమ్మ పోటెత్తిన భక్తులు..**



**ధన్వాడ,జనవరి27(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన లింగంపల్లి రేణుకా ఎల్లమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ధన్వాడ సమీపంలో వెలసిన లింగంపల్లి ఎల్లమ్మ జాతర అంగరంగ వైభవంగా కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. 1.35 గంటలకు పూజారి సాయమ్మ పుట్టం కట్టుకుని నోటికి తాళం వేసుకొని అమ్మవారికి ప్రదక్షిణ చేసి పెద్దబోనం సమర్పించారు. అనంతరం సాయమ్మ నోట తాళం ఉడిపోవడంతో భవిష్యవాణి వినిపించారు. పెద్దబోనం అనంతరం మహిళలు పునకాలతో లింగంపల్లి ఊగిపోయింది.వేలాది మంది అమ్మవారికి బోనాలు సమర్పించి కోళ్లు,మేకను బలిచి కల్లు నైవేదించి మొక్కులు తీర్చుకున్నారు.అలాగే జోగినిలుగా మారిన మహిళలు పుట్టం (వేపాకు) ధరించి నగ్నపునకాలుపునారు.జాతర ఉత్సవాలకు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన వారంతా గ్రామాలకు వచ్చి అమ్మవారి మొక్కలు తీర్చుకున్నారు. మహారాష్ట్ర కర్ణాటక గుజరాత్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.ఈ సారి జాతర ఏర్పాట్లను నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు.

## మోగిన మున్సిపల్ ఎన్నికల నగరా..

**ఎల్లంపేట మున్సిపాలిటీలో మొదలైన ఎన్నికల సందడి..**

**నేటి నుండి ఈనెల 30వరకు నామినేషన్ల స్వీకరణ..**




**మేడ్చల్,జనవరి27(సూర్యరేఖ)** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగరా మోగింది. రేపటి నుంచి ఈనెల 30వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఫిబ్రవరి11న పోలింగ్,13న కౌంటింగ్, ఫలితాలు వెల్లడి కానున్నాయి. మేడ్చల్ జిల్లా కేంద్రంలోని ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 24వార్డులలో ఎన్నికలు జరగనున్నాయి.ఇప్పటికే ప్రధాన పార్టీలు కొన్ని వార్డులలో తమ అభ్యర్థులను ఖరారు చేసుకోగా,మరికొన్ని స్థానాలలో అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.ఎన్నికల షెడ్యూల్ తో మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ఎన్నికల సందడి మొదలైంది.ఇప్పటికే కొంతమంది అభ్యర్థులు ప్రచారం మొదలుపెట్టారు.గెలుపు ఎవరిదో చూడాలంటే వచ్చేనెల13వరకు వేచి చూడాల్సిందే.?

## రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక క్యాలెండర్ ఆవిష్కరణ..



**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)** రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నెహ్రూనగర్ బద్ది పోచమ్మ టెంపుల్ లో క్యాలెండర్ ఆవిష్కరణ ఎంతో ఘనంగా జరిగింది.అధ్యక్షులు కొంపల్లి ఉపేందర్ నేతృత్వంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ పి.అశోక్ ముదిరాజ్,లీగల్ అడ్వైసర్ దర్శనం వినోద్,వర్కింగ్ ప్రెసిడెంట్ పీసరి శంకరయ్య,ఉపాధ్యక్షులు కటికల చంద్రకాంత్, ఉపాధ్యక్షులు ప్యాట మురళీకృష్ణ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి కల్మకాళ్ల లింగం ముదిరాజు,కొరిమి శ్రీనివాస్,గడ్డం కృష్ణ,కోశాధికారి కొంపల్లిమనోజు ముదిరాజ్,సుఖ అశోక్ కుమార్ ముదిరాజ్,కొర్మి నర్సింగ్ ముదిరాజ్,రాజమైన నాగరాజు ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ కొర్మి దినేష్ ముదిరాజ్, అడ్వైజర్ గాజుల సురేష్ ముదిరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేట మున్సిపాలిటీ 22వ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నిషితారెడ్డి ఖరారు..



**మేడ్చల్,జనవరి27(సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నిషితారెడ్డి ఖరారు అయ్యారు.మంగళవారం 22వ వార్డులో మాజీమంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి పర్యటించారు. వార్డు కార్యాలయాన్ని ప్రారంభించి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నిశితారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా నిషితరెడ్డి ఆధ్వర్యంలో పలువురు మహిళలు నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు.తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డులో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించే వరకు కృషి చేస్తానని అన్నారు.బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే మల్లారెడ్డికి,బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





**రాజ బొల్లారం తండా బిజెపి పార్టీలో భారీగా చేరికలు..**
**ఎంపీ ఈటెల రాజేందర్**

**మేడ్చల్,జనవరి27(సూర్యరేఖ)** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం తండాకు చెందిన మాలోత్ నరేందర్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో పలువురు వివిధ పార్టీల నాయకులు,గ్రామస్తులు బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటెల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో అమలు కానీ హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాన్నారు.ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.పార్టీ నాయకులు సమన్వయంతో అందరూ కలిసి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల్లో సర్వేల ఆధారంగా అధిష్టానం టికెట్లు కేటాయిస్తుందన్నారు.ఎవరికి టికెట్ ఇచ్చినా గెలుపు కోసం కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు విక్రంరెడ్డి,జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్,అమరం మోహన్ రెడ్డి,ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షులు శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**రామంతపూర్ డివిజన్ లో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకటరావు**

**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)** అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు సూచించారు.రామంతపూర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పర్యవేక్షించారు. కామాక్షిపురం రోడ్ నెంబర్7లో సీసీ రోడ్డు,భరత్ నగర్‌లో స్ట్రాంగ్ వాటర్ డ్రెయిన్,శాంతినగర్‌లో స్టామ్ వాటర్ డ్రెయిన్,వాసవి నగర్‌లో సీసీ రోడ్డు, శ్రీనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నిరంతరం అభివృద్ధి పనులు చేపడుతూ.. డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు.చేపడుతున్న పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా,పనుల వేగాన్ని



మరింత పెంచాలని అధికారులకు సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో



ఏ.ఈ.శ్వేత,వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్,బీజేపీ నాయకులు గడ్డం సాయి,తమ్మల రవి,కల్మకల లింగం,శీలం సుధ,వీణ,వేముల వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన భూమి కాపాడాలని అధికారులకు వినతి పత్రం








**మేడ్చల్,జనవరి27(సూర్యరేఖ)** మేడ్చల్ 297 సర్కిల్ లోని ఇందిరానగర్ కాలనీలోని సామూహిక అంబేద్కర్ భవనం కోసశీ 1992 సంవత్సరంలో అప్పటి మేడ్చల్ సర్పంచ్ చీదు దేవేందర్ రెడ్డి గ్రామ కంఠంలోని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ భవనం కోసం అప్పటి గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి దళితుల కోసం 345 గజాల స్థలాన్ని కేటాయించారు.కేటాయించిన స్థలంలో 1997లో దళితుల సమావేశాల కోసం 80 గజాలలో శాశ్వత భవనాన్ని ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేయడం జరిగింది.ఆ భవనాన్ని అప్పటి రెవెన్యూశాఖ మంత్రి దేవేందర్ గౌడ్ భవన ప్రారంభోత్సవం చేశారు.అనంతరం మండలం లోని దళితులందరికి పలు సమావేశాలు కార్యక్ర మాలకు భవనాన్ని ఉపయోగించుకుంటూ వస్తున్నారు. అంబేద్కర్ భవనానికి 345 గజాలు కేటాయించి అందులో 80గజాలు భవన నిర్మాణాలు చేపట్టగా మిగతా స్థలంలో ఇంద్రనగర్ కాలనీవాసులు పెళ్లిళ్లు, శుభకార్యాలు పలు కార్యక్రమాలకు, ఉపయోగించుకుంటూ వస్తున్నా రు.కాగా గత కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు ఆస్థలం మాదే అంటూ నకిలీ పత్రాలతో స్థలం మాదేనని జెసిబితో స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నించడంతో కాలనివాసులు వారిని అడ్డుకొని వెనక్కి పంపారు.అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ...దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు.కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కబ్జాకి ప్రయత్నించిన వారి మీద చర్యలు తీసుకొని కబ్జా దారుల నుండి అంబేద్కర్ భవనాన్నికి సంబంధిం చిన స్థలాన్ని కాపాడాలని కాలనీ వాసులు కోరారు.అనంతరం మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మేడ్చల్ డివిజన్ డిప్యూటి కమిషనర్ మరియు మేడ్చల్ తహసిల్దార్ కు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. అనంతరంవారు మాట్లాడు తూ...దళితుల అభ్యున్నతి కోసం కేటాయించిన భూమిని సంరక్షించాలని కోరారు. అధికారులు స్పందిస్తూ సత్వరమే వారిపై చర్యలు తీసుకుంటా మని కాలనీవాసులకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడిపల్లి శివ,రామకృష్ణ,డి. రాములు, నర్సింగరావు మల్లేష్,ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా యువసేన అధ్యక్షులు పరశురాం,ఆనంద్, విగ్నేష్, మైపాల్ శ్రీను మహేష్,రావల్ కోల్ మహేష్, నాగరాజు కాలనీ వాసులు పాల్గొన్నారు..

## ఓడిన ప్రజలకు సేవలు అందిస్తూనే ఉంటా..

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్**

**నిజాంపేట,జనవరి27(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని బీసీ కాలనీకి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్,సహకారంతో నూతన పంపు మోటర్ అందించారని11వ వార్డ్ సభ్యులు సామలసవిత మహేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీసీ కాలనీలో మోటార్ పంప్ చెడిపోయినందున కాలనీ వాసులు మోటార్ రిపేరు చేయించాలని గ్రామ సర్పంచ్ ను అడగగా సంబంధం లేనట్టుగా వ్యవహరించారని,కాలనీ వాసులు వార్డ్ సభ్యునితో మొరపెట్టుకోగా సవిత మహేష్,లు వెంటనే స్పందించి పంజా మహేందర్,ను అడగగా వెంటనే కొత్త పంపు మోటర్ ను అందించారు.గ్రామ సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా ఓడిపోయిన నిరాశ గురి కాకుండా ప్రజల సమస్యలపై అను నిత్యం శ్రమిస్తున్న పంజా మహేందర్,కు వార్డు సభ్యులు,మరియు బీసీకాలనీ వాసులు కృతజ్ఞతలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో బొగ్గుల శ్రీనివాస్,నరేష్, అప్కారీ తిరుమలయ్య గడిల స్వామి,ప్రవీణ్, కుమ్మరి రాజు,బాలరాజ్,కైరం కొండ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న శ్రీభ్రమరాంబిక సహిత శ్రీమల్లికార్జున స్వామికళ్యాణ మహోత్సవం..

**మాజీ మంత్రి వాకిటి సునీత లక్ష్మారెడ్డితో పాటు పలువురికి ఆహ్వానం..**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి27(సూర్యరేఖ)** ఫిబ్రవరి 1న జరుగనున్న శ్రీభ్రమరాంబిక సహిత శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిధిగా రావలసిందిగా కోరుతూ తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ రాజకీయ నాయకురాలు,మాజీ మంత్రి వాకిటి సునీత లక్ష్మా రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సీనియర్ నాయకులూ ఆలయ ధర్మకర్త కడెంగారి శేఖర్ రెడ్డి పార్టీ నాయకుల బృందంతో మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కడెంగారి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..పఠాన్ చెరువు పెద్దకంజెర్లలోని ప్రముఖ క్షేత్రం శ్రీభ్రమరాంబిక సహిత శ్రీమల్లికార్జున స్వామి(శ్రీ గుండుమల్లన్నస్వామి లగ్నం)కళ్యాణ మహోత్సవం 1వ తేదీ ఫిబ్రవరి 2026ఆదివారం ఆలయ ప్రాంగణంలోని మధ్యాహ్నం12.గం.ల నుండి సా.5.గం.ల వరకు కళ్యాణ మహోత్సవము అంగరంగ అత్యంత వైభవంగా జరిపించడం జరుగుతోందని,దైవాంశ సంభూతుడు,దేవాలయ ధర్మకర్త కడెంగారి శేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.శ్రీభ్రమరాంబిక సహిత శ్రీమల్లికార్జున (శ్రీ గుండుమల్లన్నస్వామి లగ్నం)కళ్యాణ మహోత్సవమునకు భక్తులందరూ సపరివారముగా విచ్చేసి శ్రీస్వామివారిని సేవించి,తీర్థ ప్రసాదములను స్వీకరించి తరించగలరని కోరడమైనది.ఈ కార్యక్రమంలో నాయకులూ శేఖర్ యాదవ్,కోడూరి శ్రీధర్ సాగర్,చిరు రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ లో ఆర్టీసీ బస్సుఢీ ఒకరి మృతి..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి27(సూర్యరేఖ)**లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకొంది.వివరాల్లోకి వెళితే లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైభవానీ హార్డ్వేర్ షాప్ నిర్వాహకుడు ఉమంగ్ అగర్వాల్ మంగళవారం ఉదయం దేవాలయానికి వెళ్తుండగా బాపుఘాట్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.ఈ ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ఉమంగ్ అగర్వాల్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై లంగర్ హౌస్ పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీరప్పగడ్డ రామాలయం సమీపంలో సీసీ కెమెరాలు, వీధి దీపాల ఏర్పాటుకు కృషి..

**ఇర్షాద్ ఖాన్**



**ఉప్పల్,జనవరి27 (సూర్యరేఖ)** బీరప్పగడ్డ ప్రాంతం రామాలయం సమీపంలో స్థానిక ప్రజలు తమ సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)దృష్టికి తీసుకువచ్చారు.ఆ ప్రాంతంలో సరైన వీధి దీపాలు లేకపోవడం వల్ల చీకటి పడిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి మద్యం సేవించడం వల్ల అసహనకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోయారు.ఈ కారణంగా అక్కడ సీసీ కెమెరాలు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ... స్థానికుల సమస్యను తాను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డికి వెంటనే తెలియజేస్తానని, త్వరలోనే సీసీ కెమెరాలు,వీధి దీపాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వంలో భాగంగా పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని, ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడి సేవ చేస్తామని ఇర్షాద్ ఖాన్ తెలిపారు.భవిష్యత్తులో కూడా పరమేశ్వర్ నాయకత్వంలో ప్రజలకు నిరంతరం సహాయ సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# కలల్లూరు మున్సిపాలిటీలో కాషాయ జెండా ఎగురవేస్తాం





భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం,జనవరి27(సూర్యరేఖ)** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగురవేస్తామని భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు.భారతీయ జనతా పార్టీ కల్లూరు మండలశాఖ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో నిర్వహించిన మున్సిపాలిటీ సమావేశానికి మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రబారీగా వేపా సీతయ్య,గుత్తా వెంకటేశ్వరరావు, డా.శీలం పాపారావు,కల్లూరు మున్సిపాలిటీ కన్వీనర్ ఆపతి వెంకటరామారావు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ అన్ని వార్డులలో పోటీ చేస్తుందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. మున్సిపాలిటీకి నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం నుంచే వస్తున్నాయన్నారు. కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా పోటీ చేస్తుందని కల్లూరు గడ్డపై కాషాయం జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పట్టణ ప్రజలు భాజపా వైపే ఆశతో ఉన్నారని,ఎన్నిక ఎప్పుడు జరిగినా భాజపా గెలుపు తప్పదని అన్నారు. ప్రజలు ఇప్పటివరకు అన్ని పార్టీల పాలనను చూశారని,వాటి అబద్ధపు హామీలు, అవినీతి పాలనతో విసిగి వేసారిపోయారని తీవ్రంగా విమర్శించారు. కల్లూరు మున్సిపాలిటీలో అభివృద్ధి అనే మాటే కనిపించదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని మండిపడ్డారు.కనీస డ్రైనేజ్ సౌకర్యం లేక ప్రజలు దుర్వాసనతో జీవించాల్సి వస్తోందని, మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో వీధి దీపాలు వెలగని దుస్థితి నెలకొందని గ్రామాలన్నీ అంధకారంలో మునిగిపోయాయని అన్నారు. ఎక్కడ చూసినా మురుగు,చెత్తే తప్ప అభివృద్ధి ఆనవాళ్లు కనిపించడంలేదని,గెలిచిన స్థానిక శాసనసభ్యులు ప్రజలను తిరిగి చూసే పరిస్థితి కూడా లేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఫోటోలకే ఫోజులు ఇచ్చి వెళ్లడం తప్ప,ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురాలేదని అన్నారు. జిల్లాలో ముగ్గురు అధికార పార్టీ నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా కల్లూరు మున్సిపాలిటీని పట్టించుకున్న దాఖలాలు లేవని వారి వారి నియోజకవర్గాల్లో అభివృద్ధి పేరుతో దోపిడీ చేయడమే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు.అధికార పార్టీ మళ్లీ గెలిస్తే ఉన్న భూములు కూడా కబ్జా అవుతాయని హెచ్చరిస్తూ, కబ్జాకోర్లను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఇప్పటికే కర్రు కాల్చి వాత పెట్టారని, పోటీలో నిలబెట్టడానికి సరైన అభ్యర్థులే లేకపోవడం ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.రాబోయే కాలంలో రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచి భాజపానేనని స్పష్టం చేశారు.దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని పాలన కొనసాగాలంటే,కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాజపాను గెలిపించాలని కోరారు. భాజపా గెలిస్తే కేంద్రం నుంచి అమృత్ సిటీగా గుర్తింపు తీసుకొచ్చి,భారీ నిధులు సాధించి కల్లూరు మున్సిపాలిటీని జిల్లాలోనే అతిపెద్ద, అత్యంత అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్ల ప్రవీణ్, ఉపాధ్యక్షులు మున్నా మేస్త్రి,కార్యదర్శి పలసురేందర్ రెడ్డి,జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణయ్య,కుమిలి శ్రీనివాసరావు,చిన్ని కృష్ణ,కల్లూరు మండల నాయకులు పానుగంటి కృష్ణయ్య, గుండెపునేని అనీల్,జరుపుల నాగులు, జాల అప్పారావు,పెంద్ర కాశి,కన్నెపోగు జయరాజు మండవ వంగల శ్రీను వెంకటరామిరెడ్డి,దొడ్డపనేని వెంకటేశ్వరరావు మల్లాది బసవయ్య,చెన్ను వెంకటేశ్వరరావు,బుర్రి వెంకటరామారావు పసుపులేటి సుబ్బారావు,మంగళ శ్రీనివాసరావు కృష్ణమాచారి,రంగు రవి,దొడ్డ నాగరాజు వాసిని కిషోర్ గంగవరపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీనగర్‌లో మున్సిపల్ నీటిలో డ్రైనేజీ నీరు కలసి తీవ్ర కాలుష్యం





కాలనీవాసుల ఆందోళన..వెంటనే స్పందించిన కాంగ్రెస్ నాయకులు

**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)** రామంతాపూర్ నేతాజీనగర్‌లో మున్సిపల్ నీటిలో డ్రైనేజీ నీరు కలిసిపోవడంతో కాలుష్య నీరు వస్తోందని స్థానిక కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని రామంతాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తవిడబోయిన గిరిబాబు దృష్టికి తీసుకువచ్చారు. కాలనీవాసుల ఫిర్యాదుకు వెంటనే స్పందించిన తవిడబోయిన గిరిబాబు, ఏబ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మురళిగౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి,తో కలిసి సంబంధిత అధికారులను సంప్రదించారు. సమస్య తీవ్రతను వారికి వివరించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనంతరం నేతాజీనగర్‌లో జరుగుతున్న పనులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్,ఏఈ శ్రీవాణిరెడ్డిని కలిసి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని,అప్పటి వరకు నీటి ఇబ్బంది ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మున్సిపల్ నీటిని సరఫరా చేయాలని తవిడబోయిన గిరిబాబు కోరారు.దీనికి స్పందించిన జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ ఒకటి రెండు రోజుల్లో డ్రైనేజీ కలుషిత నీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కాలనీవాసుల సమస్యపై వెంటనే స్పందించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కాంగ్రెస్ నాయకుల చొరవతో త్వరలోనే నేతాజీ నగర్ ప్రజలకు స్వచ్ఛమైన మున్సిపల్ నీరు అందనుందనే నమ్మకం వ్యక్తమవుతోంది.

## 50 శాతం రాయితీపై మామిడి ఫ్రూట్ కవర్స్

**ఖమ్మం,జనవరి27(సూర్య రేఖ) :** ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలో గనియతండాలోని బానోత్ రాందాస్ మామిడి కాయలకు రాయితీపై మామిడి ఫ్రూట్ కవర్లు తీసుకొని మామిడి తోటలోని కాయలకు కవర్లు కట్టగా మంగళవారం ఉద్యాన శాఖ అధికారి జి నగేష్ తోటని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జి.నగేష్ మాట్లాడుతూ..రైతులు మామిడికాయలు,నిమ్మకాయ పరిమాణంలో ఉన్నపుడు ఫ్రూట్ కవర్లు కట్టినట్లయితే మంగు,పండు ఈగ నుంచి రక్షించవచ్చన్నారు. కాయరంగు,నాణ్యత,కాయ పరిమాణం పెంచుకోవచ్చని తెలిపారు.ఫ్రూట్ కవర్లపై ఉద్యాన శాఖ నుంచి ఒక ఎకరాకు



రూ.8 వేల చొప్పున 5 ఎకరాల వరకు 50% రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## దోమల నివారణకై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)**నాచారంలో దోమల సమస్యపై మంగళవారం స్పెషల్ ఫాగింగ్ డ్రైవ్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ నిర్వహించారు.మూడు పెద్ద మిషిన్లు నాలుగు చిన్న మెషిన్లతో డివిజన్,లోని ప్రతి మూల ప్రతి ఇంటి వరకు ప్రతి వీధిలో ఫాగింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఫాగింగ్ చేయని ప్రాంతాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని,వెంటనే పాగింగ్ చేపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,మేకల ముత్యంరెడ్డి, విటల్ యాదవ్,కట్ట బుచ్చన్నగౌడ్,మార్కెట్ లక్ష్మణ్, రహీం భాయ్,బిలాల్ ఎంటమాలజీ సూపర్వైజర్ పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరతకు చెక్ పెట్టిన నూతన సర్పంచ్..

సర్పంచ్ స్పందనతో తీరిన కాలనీవాసుల నీటి ఇబ్బందులు..



**చెన్నూర్,జనవరి27(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలోని ధర్మారం గ్రామపంచాయతీ రెడ్డిపల్లి గ్రామం అంబేద్కర్ కాలనీలో గత కొన్ని నెలలుగా మోటారు చెడిపోగా నీటి కొరత ఏర్పడింది.సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లాగా వెంటనే స్పందించి వెంటనే కొత్త మోటర్ మరియు స్టార్టర్ బిగించడం జరిగింది.అలాగే ధర్మారం గ్రామంలో కొత్త స్టార్టర్ పెట్టించడం జరిగింది.వెంటనే సమస్యను పరిష్కరించిన నూతన సర్పంచ్ దాసరి మణిదీపక్ కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ సెక్రటరీ శ్రావణ్ కుమార్,1వ వార్డ్ సభ్యుడు దాసరి నరేందర్,మాజీ సర్పంచ్ దాసరి మధునయ్య,గ్రామ పెద్దలు కమ్మరి జగదీష్,కూడెంత శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి





**రామాయంపేట్,జనవరి27 (సూర్యరేఖ)**పాపన్నపేట మండలం గంధరపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నరసన్నగారి మోహన్ రెడ్డి చిన్నమ్మ దుర్గమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మంగళవారం మెదక్ పట్టణం సాయినగర్ కాలనీ లోని వారి నివాసంలో తోటి నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట సోములు,మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్, వెంకన్న, నూతన,మాజీ సర్పంచులు, ఎంపీటీసీ,లు,వార్డు మెంబర్లు, మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## శ్రీపరశురామ సేవా మండల వ్యవస్థాపక అధ్యక్షుడు నవరత్న ఇండోరియా బృందం ప్రత్యేక పూజలు..





**నాంపల్లి,హైదరాబాద్,జనవరి 27 (సూర్యరేఖ)** పురాణాపూల్ కిషన్ బాగ్ ప్రాంతంలోని మహిమాన్విత ప్రాచీన కాశీ బుగ్గ శివాలయంకు శ్రీ పరశు రామ సేవా మండల వ్యవస్థాపక అధ్యక్షుడు నవరత్న ఇండోరియా వారి బజరంగ దళ్ బృందం సమేతంగా వెళ్లి ఆలయ సేవక విజయ మహారాజు చేతుల మీదుగా శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బజరంగదళ్ నేతలు లక్ష్మన్ యాదవ్,ఆనంద్ కంబల పవన్ యాదవ్,వైభవ్ శర్మ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం..అధైర్యపడొద్దు

కార్యకర్తలే పార్టీకి బలం..
హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షునిగా చెట్టిగారి నరేందర్ రావు నియామకం..
మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి









**రాజేంద్రనగర్,జనవరి27(సూర్యరేఖ)** ప్రతి బస్తీకి వెళ్లండి..సమస్యలను తెలుసుకొండి.. వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసేలా చూడాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షునిగా చెట్టిగారి నరేందర్ రావు(చిన్న)ను నియమిస్తు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆమె బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీకరెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్,తో కలసి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్య కర్తలు,ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పి.సబితాఇంద్రారెడ్డి అన్నారు.పార్టీ శ్రేణులు సమన్వయం ఐక్యతతో పనిచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండాను ఎగరవేయాలన్నారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంద న్నారు.రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని. ప్రజల్లో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడప గడపకు పార్టీ కార్యకర్తలు తీసుకెళ్లాలని సూచించారు.ఇప్పటి వరకు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేయించుకోలేని వారి వివరాలు తెలుసుకుని వారి పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేయించాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు,డ్రైనేజీ కాలువలు, పారిశు ధ్య సమస్యలు,మంచి నీరు,విద్యా,వైద్యం, రవాణ, శాంతిభద్రతల లాంటి సమస్యలను తెలుసుకుని వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాలన్నారు.నెలకు ఒక సారైన డివిజన్ స్థాయిలో కార్యకర్తల సమావేశాలను నిర్వహించి కార్యకర్తల సాధక బాదకాలను తెలుసుకోవాల న్నారు.కార్యకర్తలకు అండగా ఉన్నప్పుడే వారు ఎన్నికల సమయంలో మనకు అండగా ఉండి పనిచేస్తారని గుర్తు చేశారు. విద్యావంతుడు, రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన చెట్టిగారి నరేందర్ రావుకు హైదర్ గూడ డివిజన్ పార్టీ బాధ్యతలను అప్పగించడం జరిగిందని, అందరిని కలుపుకుపోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియో జకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడటానికి యువత సిద్ధంగా ఉండాలన్నారు. హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చెట్టిగారి నరేందర్ రావు మాట్లాడుతూ...తనపై నమ్మకంతో మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి,పి.కార్తీక్ రెడ్డి,లు హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షునిగా నియమించారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు.అందరిని కలుపుకుపోతు పార్టీ పట్టిష్టత కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్,వనం శ్రీరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల జంగయ్య,జాలిగం చిత్తారి,గుమ్మకొండ హన్మంత్ రెడ్డి,కొండమీది హరినాథ్,కె.నర్సింగ్ రావు,పుప్పాల లక్ష్మణ్ అప్పారెడ్డి ముకేష్,పి.జీవన్ దాస్ డి.రమేశ్ ముదిరాజ్ నోముల రాముయాదవ్,ఎడ్లకాడి సూర్యం గుమ్మడి కుమార్,కాడెం నర్సింగ్ రావు, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కామ్రేడ్ మధుసూదన్ ఎన్నిక




**దామరగిద్ధ,జనవరి27(సూర్యరేఖ) :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో జనవరి 23,24,25 తేదీలలో జరిగాయి.ఈ మహాసభ లలో పీడీఎస్ యు దామరగిద్ద మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కామ్రేడ్ మధుసూదన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాష్ట్ర 23 వ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థుల హక్కుల పరిరక్షణ,విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అలుపెరగని పోరాటాలు చేస్తున్న కామ్రేడ్ మధుసూదన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ మేరకు పీడీఎస్ యూ రాష్ట్ర కమిటీకి,మాజీ నేతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకోవాలి బీజేపీ ఎంపీ డీకే అరుణ డిమాండ్

**జోగులాంబ గద్వాల :** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకోవాలని మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. గద్వాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై మండిపడ్డారు.గద్వాల పట్టణంలో ఎవరికి ఓటు అడిగే హక్కు లేదని, ఎవరు ఏమి అభివృద్ధి చేశారో పట్టణ ప్రజలకు తెలుసని అన్నారు.

# ఆదర్శ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**ఉప్పల్,జనవరి27(సూర్యరేఖ)**ఆదర్శ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు కాలనీ వాసులు కలిసి నూతన కార్యవర్గం ఏర్పాటు కోసం సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశంలో కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు అం శాలపై చర్చించగా,అందరి సమక్షంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారిగా పోరెడ్డి అంజిరెడ్డి పర్యవేక్షించారు. ఆయన సమక్షంలో కమిటీ ఏకగ్రీవంగా ఎంపికైంది.నూతన కార్యవర్గం లో అధ్యక్షుడిగా చాడీ రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి గా పల్లె సర్సింగ్ రావు ఉపాధ్యక్షులుగా ఆకలి బాల్ రెడ్డి,అకటి బాల్ రెడ్డి, చింతల అంజయ్య పసునూరి తిరుపతిరెడ్డి జాయింట్ సెక్రటరీలుగా యాట వెంకటేష్,పాక సరస్వతి ఎన్నికయ్యారు. అలాగే శ్రీశివసాయి మందిరంలో కూడా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రొండ్ల పద్మారెడ్డి ప్రధాన కార్యదర్శిగా లెల్లపాటి రాంరెడ్డి కోశాధికారిగా మెట్టు ప్రభాకర్ రెడ్డి జాయింట్ సెక్రటరీలుగా జైరోజి శ్రీనివాస్ కాయితి అనురాధ,తెల్లపాటి సఖిత,చాడ సుధారాణి మొట్ట గీత ఎన్నికయ్యారు.

# లంగర్ హౌస్ లో ఆర్టీసీ బస్సుఢీ ఒకరి మృతి





**నాంపల్లి,హైదరాబాద్,జనవరి27(సూర్యరేఖ)** లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకొంది.వివరాల్లోకి వెళితే లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైభవానీ హార్డ్వేర్ షాప్ నిర్వాహకుడు ఉమంగ్ అగర్వాల్ మంగళవారం ఉదయం దేవాలయానికి వెళ్తుండగా బాపుఘాట్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.ఈ ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ఉమంగ్ అగర్వాల్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై లంగర్ హౌస్ పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ..




**కామారెడ్డి,జనవరి27(సూర్యరేఖ)**కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిలక్ష్మీ నర్సాగౌడ్ తెలిపారు.మంగళవారం హౌసింగ్ బోర్డు కాలనీలో గల పార్టీ కార్యాలయంలో పలువురు అభ్యర్థులు జనసేన పార్టీలో చేరారు.వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.జనసేన పార్టీ చీఫ్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు తెలంగాణలో జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు.కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో 15 నుంచి16 వార్డుల్లో జనసేన పోటీలో ఉంటుందని, కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్,లకు గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు.వార్డుల్లో సమస్యలు తెలుసుకుని మేనిఫెస్టో తయారు చేస్తామని తెలిపారు. కొండగట్టుకు పవన్ కళ్యాణ్ విరాళం ప్రకటించిన తర్వాత తెలంగాణలో పార్టీకి బలం పెరిగిందని, పార్టీపై ప్రజలకు నమ్మకం ఏర్పడిందన్నారు.కామారెడ్డి మున్సిపాలిటీలో 9వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తయిందని,పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకుని పవన్ కళ్యాణ్ కు గిఫ్ట్ ఇస్తామన్నారు. కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ పార్టీకి షాకులు తగులుతున్నాయని,ఆ పార్టీల నుంచి జనసేనలో చేరుతున్నారన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

**ధన్వాడ,జనవరి27(సూర్యరేఖ)** జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల (నారాయణపేట,మక్తల్,కోస్గి,మద్దూరు)లో వార్డు ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సీ.ఎస్. కే రామకృష్ణారావు డీజీపీ శివధర్ రెడ్డి,తో కలిసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినీ అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు మున్సిపల్ కమిషనర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని116 మున్సిపాలిటీలు,7మున్సిపల్ కార్పొరేషన్ల నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు.గత నెల డిసెంబర్ లో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లే, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఆమె తెలిపారు.అనంతరం ఎన్నికల కమిషనర్ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్డ్ ను విడుదల చేశారు.కాగా నారాయణపేట కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్,తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వీసీ లో పాల్గొన్నారు.వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల ఎన్నికలకు షెడ్యూల్డ్ విడుదల అయిందని,ఈ నెల 28నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని,నామినేషన్ల ప్రక్రియ మొదలుకుని, నామినేషన్ల పరిశీలన,ఉపసంహరణ,తుది జాబితా, గుర్తుల కేటాయింపు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహణ కు ఏర్పాట్లు,స్ట్రాంగ్ రూమ్ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ,కౌంటింగ్ ప్రక్రియ వరకు ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా మున్సిపల్ కమిషనర్ లను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేందర్ గౌడ్,డీఎస్పీ నల్లపు లింగయ్య,ఆర్డీవో రామచందర్ నాయక్,నోడల్ అధికారులు సాయిబాబా,జాన్ సుధాకర్, అబ్దుల్ ఖలీల్,రహమాన్,మున్సిపల్ కమిషనర్లు గోల్కొండ నర్సయ్య శ్రీరాములు,నాగరాజ్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ టెక్నాలజీ నిరుద్యోగ యువతకు పెద్దవరం..

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎంఏ రషీద్**




**ధన్వాడ,జనవరి27 (సూర్యరేఖ)** ఉపాధి కోసం వెతుకుతున్న నిరుద్యోగ యువతకు డీటైల్స్ ఒక ఉపయోగకరమైన డిజిటల్ ప్లాట్ఫామ్ రిజిస్ట్రేషన్ కోసం విద్యార్హతపై ఎటువంటి పరిమితి లేదనీ మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఏ రషీద్ తెలిపారు. నిరుద్యోగ విద్యార్థులను ఉపాధి అవకాశాలతో అనుసంధానించడానికి మరియు వివిధ ఆన్లైన్ కంపెనీలలో ఉపాధిని,అందించే సంస్థలతో అనుసంధానించడానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ×)టెక్నాలజీ ఆధారిత మొబైల్ యాప్'డేట్ మొబైల్ యాప్' మరియు వెబ్ పోర్టల్ (డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ)ను ప్రారంభించిందని అన్నారు. తద్వారా తెలంగాణ నుండి నిరుద్యోగాన్ని తొలగించవచ్చు. ప్రభుత్వం ప్రారంభించిన ఈ డిజిటల్ సౌకర్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని ఆమె నిరుద్యోగ యువతకు,ముఖ్యంగా మైనారిటీస్ కు చెందిన నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేశారు. ఎంఏ రషీద్ ప్రాముఖ్యత ఇస్తూ,పేర్కొన్న మొబైల్ యాప్లో నమోదు చేసుకోవడానికి విద్యా అర్హతపై ఎటువంటి పరిమితి లేదని మరియు అన్ని రకాల విద్యా మరియు సాంకేతిక సామర్థ్యం ఉన్న అభ్యర్థులు ఈ యాప్లో తమ వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా వారు కోరుకున్న వృత్తికి సంబంధించిన ఉపాధి అవకాశాలను కనుగొనవచ్చని అన్నారు.డీటైల్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తూ,ఆశావహ అభ్యర్థులు/ ఎన్జీవోస్/ఏజెన్సీస్ తమ మొబైల్ ఫోన్లలో గూగుల్ ప్లే స్టోర్ నుండి 'డీటైల్స్ తెలంగాణ'యాప్ను డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా తమను తాము ఉద్యోగార్థులుగా నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎలక్ట్రీషన్ దినోత్సవం



**మందమర్రి,జనవరి27(సూర్యరేఖ)** ప్రపంచానికి చీకటి నుంచి వెలుగులోకి తీసుకువచ్చిన ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచంలో మొట్టమొదటి కరెంటు బల్బు ఆవిష్కరించిన రోజునే ఎలక్ట్రిషియన్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అన్నారు.మంగళవారం ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎలక్ట్రీషియన్ సభ్యులతో కలిసి మార్కెట్ వ్యాపార సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్ కుమార్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆధునిక పరిజ్ఞానంతో విద్యుత్ రంగంలో అనూహ్యమైన మార్పులతో మనిషి జీవన విధానం నేడు ఎల్ డి దీప కాంతులతో వెలిగిపోతున్నదని,అయితే దాదాపు150 సంవత్సరాల క్రితం పరిస్థితిని విశ్లేషిస్తే,నాడు మనిషి సూర్యుని వెలుగు మీదనే ఆధారపడి తన జీవితాన్ని కొనసాగించేవారని,సహజ వనరులతో కొవ్వత్తులు, బుడ్డి దీపాలు ఉన్ననూ అవి కేవలం సంపన్నుల వరప్రసాదాలుగా ఉండేవని,నేటి ఆధునిక జీవన విధానంలో సామాన్యునికి కూడా విశేష భోగ వసతులు అందుబాటులో ఉన్నాయని అందుకు కారణం తమ మెదడులోని ఆలోచనలకు పదునుపెట్టి సరికొత్త విధానాలను సాంకేతిక వసతులను,పరికరాలను కనుగొన్న ఎందరో శాస్త్రవేత్తలు,ఆ కోవలోనే పయనిస్తూ తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు అంకురార్పణ చేసి,నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల ఆధునిక పరిజ్ఞానానికి మూలపురుషుడు అయిన థామస్ ఆల్వా ఎడిసన్ నేటి మన ఆదర్శమూర్తి అని అన్నారు.ఈ రోజున ఎలక్ట్రిషన్స్ అందరూ ఒక పండగ లాగా ఘనంగా జరుపుకుంటామని ఎలక్ట్రిషన్స్ అందరూ ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ కమిటీ అధ్యక్షుడు అజీజుర్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి పిల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు ఎండి రబ్బాని, కోశాధికారి మడ్డి వేణుగోపాల్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ పిట్టల కుమార్,కమిటీ సభ్యులు జి.జగదీష్,జి. శేఖర్, ప్రచార కార్యదర్శి ఈ.మల్లేష్,డి.రాజేష్,ఎ. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల,జనవరి27(సూర్యరేఖ)**2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ...2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ ఖరారు అయిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని,రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఈ నెల 28,29,30 తేదీలలో నామినేషన్ల స్వీకరణ 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన,ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు ఫిర్యాదుల స్వీకరణ 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు.ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్,12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించి నామినేషన్ స్వీకరించేందుకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో,లక్షెట్టిపేట మున్సిపాలిటీకి సంబంధించి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో క్యాతనపల్లి బెల్లంపల్లి చెన్నూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఆయా మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం,ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుని అమ్మవార్ల గద్దెల చెంతకు చేరిన "కంక వనం"





**మందమర్రి,జనవరి27(సూర్యరేఖ)** గిరిజన ఉత్సవంలో భాగంగా "కంక వనం"పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అడవి నుండి అమ్మవార్ల గద్దెల వద్దకు తీసుకువచ్చి ప్రతిష్టించారు. సమ్మక సారలమ్మ జాతరలో అతి ముఖ్యమైన ఘట్టాల్లో కంకవనం (వెదురు) తేవడం..సమ్మక్క సారలమ్మలు గద్దెలపైకి చేరుకోకముందే అక్కడికి కంకణం చేరుకుంటుంది.సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా ఆర్కే01ఏ గని సమీపాన ఈ నెల28 నుండి 31తారీఖు వరకు జరిగే అతిపెద్ద గిరిజన ఉత్సవంలో భాగంగా మంగళవారం నిర్వహించిన "కంక వనం"పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరై అమ్మలతో పాటు కొలువై ఉండే కంకవనాలకు పూజలు నిర్వహించి ప్రతిష్టించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రధాన ఆరాధ్యదైవం సమ్మక్క రాకను పురస్కరించుకుని ఈరోజు సమ్మక్క పూజారులు ఆదివాసీల ఆచారాల ప్రకారం పుణ్యక్షేత్రానికి కంక వనం (వెదురు కర్రలు) తీసుకొచ్చి పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు.జాతర సమయంలో దేవతలను గద్దెలకు చేర్చడంలో, కంకవనాలు, కుంకుమ భరణితో కూడిన పూజలకు ప్రాధాన్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జిఎల్ ప్రసాద్,ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటీయూసీ రామకృష్ణపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, డీజీఎం పర్సనల్ అశోక్, ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య,డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్,ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,ఏరియా ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్,జనవరి27(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డీజీపీ శివధర్ రెడ్డి,తో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు.నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ,ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని,ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు,పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్,జెడ్పి సీఈవో ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీలు,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మున్సిపల్ కమిషనర్లు,ఎన్నికల అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ లు పేదలకు వరం

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**



**రాజేంద్రనగర్,జనవరి27(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ లను అందించి వారి వైద్యానికి కృషి చేయడం జరుగుతుందని నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.మంగళవారం నర్సారెడ్డి కాలనీకి చెందిన సాజిద్ అలీకి రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ మేయర్ మహేందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ లతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ల ద్వారా సహకరించడం జరుగుతుందన్నారు.అవసరమైతే ఎల్ఓసీలను అందించిప్రత్యేకంగా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ మేరకు ప్రజలు తన వద్దకు రావాలని,వారికి అండగా నిలుస్తానని వివరించారు.ఈ కార్యక్రమంలో మస్తాన్ అలీ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యయత్నం కేసులో నిందితునికి 3 సంవత్సరాల జైలు శిక్ష,రెండు వేలు జరిమాన..

**మందమర్రి,జనవరి27(సూర్యరేఖ)** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 జులై 22న జరిగిన హత్యాయత్నం కేసులో ఇరు వర్గాల వాదోపవాదాల అనంతరం నేరం రుజువుకావడంతో మంచిర్యాల సీనియర్ సివిల్ కోర్టు నిందితుడికి కోర్టు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది.మందమర్రి పట్టణంలోని బస్టాండ్ పెట్రోల్ బంక్ సమీపంలో నివాసం ఉండే కోహినూరు దక్షిణామూర్తి డబ్బుల లావాదేవీల విషయంలో జరిగిన గొడవలో దసుకుంట్ల కుమారస్వామి ఏ వరిగేష్ ను చంపాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేయగా బాధితులకు తీవ్ర గాయాలయ్యాయి.మందమర్రి పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్సై పి.సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు.కోర్టులో విచారణ జరిపిన అనంతరం నేరం రుజువైనందున మంచిర్యాల సీనియర్ సివిల్ జడ్జి ఏ.నిర్మల మంగళవారం శిక్ష విధించారు.ఈ కేసులో నేరం రుజువు కావడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్ కీలక పాత్ర పోషించగా,మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్ ల పర్యవేక్షణలో మందమర్రి సీఐ పి.రమేష్,ఎస్ఐ జి. నరేష్,కోర్ట్ కానిస్టేబుల్ ఇ.సురేందర్ (పీసీ -1445), లైజన్ ఆఫీసర్లు సి హెచ్.వెంకటేశ్వర్లు(హెచ్ సి -2053)తదితరులు సమర్థవంతంగా సహకరించారు.ఈ సందర్భంగా రామగుండం డీఐజీ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా





**సిసి రోడ్డు పనులను పరిశీలించిన తోకల శ్రీనివాస్ రెడ్డి..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి27(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఎప్పటికప్పుడు ఆయా కాలనీలలో పర్యటించి సమస్యలను తెలుసుకొని వాటిపరిష్కారంపై దృష్టి పెడుతున్నామన్నారు. మంగళవారం స్థానికంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ వాంబే కాలనీలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న పలు బ్లాక్ మధ్యలో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను ఆయన మున్సిపల్ అధికారులు పార్టీ నాయకులు బస్తీవాసులతో కలిసి పర్యటించి పర్యవేక్షించారు. అదే విధంగా రాజీవ్ గృహ కల్ప బ్లాక్ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు.సీసీ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. సిసి రోడ్డు పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని అధికారులకు తెలిపారు. రాజీవ్ గృహకల్ప కాలనీ వాసుల ఇబ్బందులను గుర్తించి సిసి రోడ్డును వేయించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం విడాలని వెల్లడించారు. అలాగే భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పనుల గురించి కూడా అధికారులతో మాట్లాడి భూగర్భ డ్రైనేజ్ సమస్య తీవ్రతరం కాకముందే డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు.ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,ప్రసాద్, జలమండలి అదికారులు,మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్ధన్,సచిన్ షిండే,పూజ,లలిత గౌడ్ వై.కిరణ్,రాధమ్మ,యూత్ అసోసియేషన్ స్టానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

**అత్తాపూర్ సర్కిల్లో పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమం..**
**అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.సమ్మయ్య**






**రాజేంద్రనగర్,జనవరి27(సూర్యరేఖ)** మన పరిసరాల పరిశుభ్రతకు స్వీయ పరిశుభ్రత ఎంతో కీలకం అవుతుందని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. మంగళవారం మంగళవారం డైరీఫామ్ లోని రాయల్ హయత్ ఫంక్షన్ హాల్లో సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ డిఈ జ్యోతి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో పారిశుద్ధ్యంపై ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.పారిశుధ్య కార్మికుల భద్రతా చర్యలు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు.పారిశుధ్య సేవలను విస్తృతంగా చేస్తున్న కార్మికులను సన్మానించారు.సీజన్‌లో పుట్టిన వ్యాధులను నివారించడానికి సర్కిల్‌ను శుభ్రం చేయడానికి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిసి పారిశుధ్య కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేకంగా కార్మికులు దృష్టి సారిస్తున్నారని తెలిపారు.దీంతో పాటు స్వీయ పారిశుద్ధ్యాన్ని ప్రజలు పాటించాలన్నారు. మున్సిపల్ సిబ్బంది కి సైతం ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి బస్తిలో చెత్తా చెదారంతో ఉండకుండా చూడాలన్నారు. రహదారులు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. పారిశుధ్యం సక్రమంగా అమలయితేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విధులలో సమయపాలన పాటించని వారిపై చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ బృందం,యూసీడీ బృందం తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సభ్యులు తుంగ రాంరెడ్డి**




**రాజేంద్రనగర్,జనవరి27(సూర్యరేఖ)**అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని,పంటలు బాగా పండి అందరూ సిరి సంపదలను పొందాలని రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లిలోని జనచైతన్య కాలనీ ఫేస్ -1మహాలక్ష్మి రెసిడెన్స్ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సభ్యులు తుంగ రాంరెడ్డి అన్నారు. ఆలయంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని అమ్మవారికి రెండు రోజులుగా ధర్మకర్తలు పాల్గొని పూజలు ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజామున అమ్మవారికి పంచామృత అభిషేకం,అలంకరణ కార్యక్రమం నిర్వహించారు.పెద్దమ్మతల్లిని భక్తులు కోరుకున్న కోరికలను నెరవేరుస్తుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి శనివారం దేవాలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు వివరించారు.ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ సత్యనారాయణ రెడ్డి సుమన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రారెడ్డి, సికిందర్ రెడ్డి,వీరితోపాటు మహాలక్ష్మీ రెసిడెన్స్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల మెరుపు దాడి..

**ట్రాక్టర్ స్వాధీనం,డ్రైవర్ అరెస్ట్**




**మందమర్రి,జనవరి 27(సూర్యరేఖ)**మందమర్రి పట్టణ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై పోలీసులు కొరడా ఝులిపించారు.మంగళవారం ఉదయం ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా,అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు.పట్టణ ఎస్సై నరేష్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ కె.మిలింద్ కుమార్ తన బృందంతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సంద్రోన్ పల్లి పాలవాగు నుండి పట్టణం వైపు వస్తున్న ట్రాక్టర్‌ను అనుమానంతో ఆపి వాహనాన్ని తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే సంద్రోన్ పల్లి డ్రైవర్ గట్టు మారుతిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా ట్రాక్టర్ యజమాని కుమారుడు రాజు ప్రోద్భలంతో తక్కువ సమయంలో ఎక్కువ లాభం గడించాలనే దురుద్దేశంతో దొంగతనంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు అంగీకరించాడు.ట్రాక్టర్ ను స్వాధీనపర్చుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

## కల్లూరు మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా రాథోడ్



**కల్లూరు,జనవరి27 (సూర్యరేఖ) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు జనరల్ స్థానంలో ఆశావాహుల్లో కొత్త వ్యక్తి తెరపైకి వచ్చారు.13వ వార్డు ఓటర్ల ఒత్తిడి మేరకు ప్రజల మనిషి, నిత్యం ప్రజా సేవలో ఉండే వ్యక్తిగా భావించి వార్డు ఓటర్లు కోరిక మేరకు బరిలో 13వ వార్డు బరిలో సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ రాథోడ్ చేరారు.ఈ మేరకు స్థానికులు ఆయన నాయకత్వాన్ని బలోపేతం చేస్తామని తెలుపుతుండటం గమనార్హం.

## విద్యార్థుల కొరకు ప్రత్యేక ప్రేరణ-అవగాహన తరగతులు..

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**




**మంచిర్యాల,జనవరి 27(సూర్యరేఖ)**జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులముల వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య,జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,జిల్లాపశు సంవర్ధకశాఖ అధికారి శంకర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారి భాగ్యవతి,లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహాలలో చదువుచున్న 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ-అవగాహన తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని,ఇష్టంతో చదివి, పట్టుదలతో సాధించి ఉన్నత స్థానాలలో నిలవాలని, తల్లిదండ్రులకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ప్రేరణ-అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని,విషయ నిపుణులైన ఉపాధ్యాయులు ఇచ్చే మెలకువలను పాటించి, అన్ని సబ్జెక్టులలో 100శాతం మార్కులు సాధించాలని,వార్షిక ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణతతో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ధర్మానంద్ గౌడ్,ఉపాధ్యాయులు,వసతి గృహ సంక్షేమ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

